డిసెంబర్ 2011

*Magazine on Low External Input Sustainable Agriculture*
*Compilation of selected translated articles into Telugu*

# LEISA INDIA

# లీసా ఇండియా

తెలుగు ప్రత్యేక ప్రచురణ



# లీసా ఇండియా

డిసెంబర్ 2011 సంచిక 2
ఈ సంచికలోని వ్యాసాలు లీసా ఇండియాలో ప్రచురితమైన ఆంగ్ల వ్యాసాలనుండి ఎంపిక చేయబడ్డవి.

**ఎయమ్‌ఇ ఫౌండేషన్**

నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్,
బనశంకరి, బెంగళూరు – 560 085
ఫోన్ : +91– 080 – 26699512
+91– 080 – 26699522
ఫ్యాక్స్ : +91–080–26699410
e mail: amebang@giasbg01.vsnl.net.in

**ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్**

చిరునామా : సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి–డిఎసి),
జెఎన్‌టియు క్యాంపస్, కూకట్ పల్లి.
హైదరాబాద్ – 500 085
ఫోన్ : +91 040 23150115
e mail: indg@cdac.in

**లీసా ఇండియా**

ఆంగ్లంలో లీసా ఇండియాను ఎయమ్‌ఇ ఫౌండేషన్ వారు ఇలియా వారి సహకారంతో ప్రచురించుచున్నారు.

**చీఫ్ ఎడిటర్**

కెవియస్ ప్రసాద్

**మేనేజింగ్ ఎడిటర్**

టియమ్ రాధ

**అనువాదం**

ట్రాన్స్‌లేషన్ కన్సార్షియం ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్

**అనువాద సమన్వయం**

అరుణకుమార శివరాయ

**అడ్మినిస్ట్రేషన్**

యమ్. శోభా మయ్య

**డిజైన్ లేఔట్**

బేళూరు సుదర్శన

**అచ్చు ప్రతి దిద్దుబాటు**

సుగుణశ్రీ మద్దాల

**ముద్రణ**

స్పాన్ ప్రింట్, బెంగళూరు

**కవర్ ఫోటో**

మేకల పెంపకం – సన్నకారు రైతులకు సుస్థిరమైన జీవనోపాధి మార్గం

**ఫోటో**

కె. జయరాజ్

## లీసా మేగజైన్

**ఇతర ఎడిషన్లు**

లాటిన్ అమెరికన్, ఇండొనేసియన్, వెస్ట్ ఆఫ్రికన్ బ్రెజిలియన్ మరియు చైనీస్ ఎడిషన్

## లీసా ఇండియా మేగజైన్

**ఇతర ప్రాంతీయ ఎడిషన్లు**

హిందీ, ఒరియా, తమిళ్ & కన్నడ

ఈ మేగజైన్ నందలి అంశముల సాధ్యమైనంత ఖచ్చితత్వాన్ని కలిగి వుండుటకు ఎడిటర్లు అన్ని జాగ్రత్తలను తీసుకోవడం జరిగినది. వ్యక్తిగతంగా వ్రాసిన ఆర్టికల్స్‌కు ఆ రచయితలే బాధ్యత వహించెదరు. ఈ మేగజైన్ లోని ఆర్టికల్స్ ను ఫోటో కాపి తీసి మిగతా వారికి ఇవ్వడాన్ని ఎడిటర్స్ ప్రోత్సహిస్తారు.

మిసెరియార్ వారి తోడ్పాటుతో, సి–డాక్ వారి సహకారంతో ఎ.ఎం.ఇ.ఎఫ్. వారిచే ప్రచురితం.
ఈ సంచికకు నబార్డ్, హైదరాబాదు వారు పాక్షికంగా ఆర్థిక తోడ్పాటునందించారు.

## లీసా LEISA

www.leisaindia.org

లీసా అంటే తక్కువ ఉత్పాదకాలను ఉపయోగించి చేసేటటువంటి సుస్థిర వ్యవసాయం. ఇది సామాజిక మరియు సాంకేతిక పరమైన విషయాలను జోడించి రైతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ తమ యొక్క ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచుకొనుట గురించి పనిచేస్తుంది. లీసా అనునది స్థానిక వనరులను మరియు సహజ ప్రక్రియలను సరియగు విధంగా ఉపయోగిస్తూ అవసరమైతేనే బాహ్య ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) ఉపయోగించుకొనుట గురించి తెలియజేస్తుంది. ఇది స్త్రీ పురుష రైతులు వారి విజ్ఞానం, నైపుణ్యం, విలువలు, సంస్కృతి మరియు సంస్థల ఆధారంగా సాధికారితను సాధించి భవిష్యత్‌ను నిర్మించుకొనుట కొరకు ఉపయోగపడుతుంది. అంతే కాక లీసా అనునది భాగస్వామ్య పద్ధతుల ద్వారా రైతుల మరియు ఇతరుల యొక్క సామర్థ్యాలను పెంపొందించి, మారుతున్న అవసరాలు మరియు పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ వృద్ధిని సాధించుట లీసా లక్ష్యం. సాంప్రదాయ మరియు శాస్త్రీయ విజ్ఞాన పద్ధతులను జోడించి విధాన పరమైన నిర్ణయాలను ప్రభావితం చేసి తదుపరి అభివృద్ధికి సరియైన బాటను పరచడం ప్రధాన ఉద్దేశం. లీసా అనునది ఒక భావన, ఒక విధానము మరియు రాజకీయ సందేశము.

## ఎయమ్‌ఇ ఫౌండేషన్

www.amefound.org

ఎయమ్‌ఇ ఫౌండేషన్ దక్కన్ పీఠ భూమిలోని చిన్న, సన్నకారు రైతులతో కలిసి ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను రూపొందించి, విజ్ఞానాన్ని పెంపొందించి, శిక్షణను అందించి, వివిధ అభివృద్ధి సంస్థలను అనుసంధానించి, అనుభవాలను పంచుకుంటుంది.

**ధర్మకర్తలు**

| | |
|---|---|
| చైర్మన్ | : డా. ఆర్. ద్వారకీనాథ్ |
| కోశాధికారి | : శ్రీ ఎస్.ఎల్. శ్రీనివాస్ |
| సభ్యులు | : డా. విఠల్ రాజన్, డా. ఎం. మహదేవప్ప, డా. ఎన్.కె. సాంఘీ, డా. ఎన్. జి. హెగ్డే, డా.టి.ఎం. త్యాగరాజన్, ప్రొ. వి. వీరభద్రయ్య |
| ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | : కె.వి.ఎస్. ప్రసాద్ |

## ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే

www.indg.in

ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే (ఐఎన్‌డిజి) అనునది జాతీయ స్థాయి ఇనిషియేటివ్. ఇది జవాబుదారితనం మరియు నమ్మకంతో కూడిన సమాచారము, ఉత్పత్తుల మరియు సేవలను అందించుట ద్వారా గ్రామీణుల యొక్క సాధికారతను కోరుచున్నది. దీనిని బహుభాషా పోర్టల్‌గా అభివృద్ధి పరచారు. www.indg.in. ఐఎన్‌డిజి ని భారత ప్రభుత్వ సాంకేతిక సమాచార విభాగం వారి మద్దతుతో సి–డాక్, హైదరాబాద్ వారు అమలు పరుచుచున్నారు.

## మిసెరియార్ MISEREOR

www.misereor.org

మిసెరియార్, అభివృద్ధి సహకారానికై 1958 లో స్థాపించబడిన జర్మన్ కాథోలిక్ బిషప్పుల సంస్థ. ఈ సంస్థ 50 ఏళ్ళకు పైగా ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తూఉన్నది. జాతి, మత, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా, అవసరంలో ఉన్న ఏ మనిషికైనా మిసెరియార్ సంస్థ తోడ్పాటు లభిస్తుంది.

పేద ప్రజలు, ప్రతికూల పరిస్థితులలోఉన్నవారు స్వయంగా చేపట్టే ప్రయత్నాలకు మిసెరియార్ సహాయపడుతుంది. మిసెరియార్ స్థానిక సంస్థలతో: చర్చికి సంబంధించిన సంస్థలతో, ప్రభుత్వేతర సంస్థలతో, సామాజిక ఉద్యమాలతో మరియు పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తుంది. లబ్ధిదారులతో కలిసి ఈ భాగస్వామ్య సంస్థలు స్థానిక అభివృద్ధి విధానాల రూపకల్పనకు, ప్రాజెక్టుల అమలుకు తోడ్పడతాయి. ఈ విధంగా మిసెరియార్ సంస్థ, తన భాగస్వామ్య సంస్థలతో కలిసి నిరంతరం మారుతున్న సవాళ్ళకు ప్రతిస్పందిస్తుంది.

ప్రియ పాఠకులారా,

ఈ డిసెంబరు ౨౦౧౧ సంచికను మీకు అందించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది.ఈ సంచికను తీసుకురావడంలో జర్మనీకి చెందిన మిసెరియార్ సంస్థవారు, మరియు వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి ఆర్థిక సేవలందించే బ్యాంకులలో ప్రముఖమైన నబార్డ్, హైదరాబాదు వారు అందించిన ఆర్థిక తోడ్పాటుకు మా ధన్యవాదములు.

ఈ సంచికలో పొలం పనులు, విలువ వృద్ధి, ఇటీవల రూపు దిద్దుకుంటున్న వ్యవసాయపర్యాటక రంగం గురించిన వ్యాసాలు ఉన్నాయి. నిత్య ఘోట్గె మరియు శ్రీ నారాయణ హెగ్డె గారు తమ వ్యాసాలలో సుస్థిర సేద్యంలో జీవావరణ సూత్రాల ప్రాధాన్యతను, వ్యవసాయంలో పశుపోషణ యొక్క ఆవశ్యకతను తెలియచేశారు. వీణా విద్యాధరన్ గారు తమ వ్యాసంలో ఆహారపు కొరత తీర్చడానికి సరైన కోత అనంతరపు పద్ధతులను పాటించడం, విత్తన నిధులను ఏర్పాటు చేసుకోవడం ఎంత అవసరమో వివరించారు.

మేము ఈ వ్యాసాలపై మీ స్పందనను తెలియకోరుతున్నాము. ఈ పత్రికలోని విషయాలు తెలుసుకోవడం వలన ప్రయోజనం పొందే స్థానిక ప్రజలు, సంస్థలకు ఈ పత్రికను చేరవేయాలన్నది మా సంకల్పం. కావున దయచేసి అటువంటి బృందాల, సంస్థల వివరాలను ఈ పత్రికకు జత చేసిన పత్రంలో నింపి పంపితే, వారికి మేము ఈ పత్రికను పంపించగలము.

ఈ పత్రిక యొక్క సాఫ్ట్ కాపీని మా వెబ్ సైట్ – www.leisaindia.org నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. మీరు మీ ఆలోచనలను, భావాలను, అభిప్రాయాలను మా వెబ్ సైట్ లో కానీ, పోస్టు ద్వారా కానీ, ఈ మెయిలు (leisaindia@yahoo.co.in) ద్వారా కానీ తెలియచేయగలరు.

– సంపాదకులు




## పశుపోషణ, ప్రకృతి సేద్యం: రత్నగిరి రైతుల ఎంపిక

రత్నగిరిలోని యువ రైతులు చిన్న తరహా సేద్యాన్ని పశుపోషణతో కలగలిపి వారి ప్రాంతంలోని జీవవైవిధ్యాన్ని విజయవంతంగా పరిరక్షించుకున్నారు. స్వల్పకాలిక ప్రయోజనాల కొరకు చూడకుండా ఈ యువకులు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ఆ ప్రాంతంలో ఎంతోమందికి విస్తరించారు. 4

■ నిత్య సాంబమూర్తి ఘోట్గే 4



## జీవావరణానుకూల మేకల పెంపకంతో చిన్న రైతులకు సుస్థిర జీవనోపాధి

ఏ మొక్కనైనా మేసేస్తాయని మేకలను పర్యావరణానికి శత్రువుగా పరిగణిస్తారు. కానీ పేద ప్రజలకు మేకల పెంపకం ఇప్పటికీ ఒక ప్రధానమైన జీవనాధారం. పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే, పేద ప్రజలకు మేకల పెంపకంలో సహాయపడాలన్న జంట లక్ష్యాలతో బెయిఫ్ సంస్థ ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. 7

■ నారాయణ్ జి. హెగ్డె మరియు, రాజేంద్ర కె. మాహులి, 7



## విత్తననిధుల ద్వారా ఆహార అధిపత్యాన్ని సాధించిన గిరిజన మహిళలు

సాంప్రదాయ విత్తనాలను సంరక్షించుకోవడం ద్వారా బారన్ జిల్లాకు చెందిన ఆదివాసి తెగలు ఆహారంపై వారి అధిపత్యాన్ని తిరిగి సంపాదించుకున్నారు. విత్తనాలను విత్తననిధులలో నిలువచేసుకోవడానికి వారు విత్తనాలు దాచుకునే సాంప్రదాయ పద్ధతులను పునరుద్ధరించుకున్నారు. ఈ విత్తననిధుల ఏర్పాటు వలన కరువు సమయాలలో కూడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. 10

■ డా. వీణా విద్యాధరన్ మరియు డా. మనోజ్ కుమార్ తివారి 10



## 'విలువ గొలుసుల'తో గ్రామీణ ఉపాధి

కర్ణాటకలోని లక్కవనహళ్ళి మరియు ఆ చుట్టుపక్కల మెట్టప్రాంతాల రైతులు ఒక ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాన్ని కనుగొన్నారు. ఆ ప్రాంతంలో పనిచేసే ఐ.డి.ఎఫ్. అన్న స్వచ్ఛంద సంస్థవారి జోక్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 'విలువ గొలుసుల' (వాల్యు చైన్) వలన కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఈ రైతులు వారి వ్యాపార దక్షతను పెంచుకుని, ఉత్పత్తులను లాభసాటిగా అమ్ముకొని, పట్టణాలకు కూలీలుగా వలసపెళ్ళడాన్ని తగ్గించుకున్నారు. 13

■ శ్రీకాంత షెనాయ్ టి.వి. 12



## ఇకోటూరిజం: రూపుదిద్దుకుంటున్న గ్రామీణ వ్యాపారం

స్థానిక ప్రజలకు సుస్థిరమైన ఉపాధి అవకాశాలను కలుగచేయడం స్థానిక సంస్కృతిని, సాంప్రదాయాలను, పర్యావరణాన్ని, విజ్ఞాన వ్యవస్థలను, జీవన సరళిని పరిరక్షించి, ప్రోత్సహిస్తుంది. 'గ్రాస్ రూట్స్' అన్న స్వచ్ఛంద సంస్థ 'విలేజ్ టూరిజం' (గ్రామ పర్యటన) అన్న భావన ద్వారా మహారాష్ట్రలోని పురుష్వాడి మరియు కొహనె గ్రామస్థులకు సరికొత్త ఉపాధి అవకాశాలను కల్పించింది.

■ ఇనిర్ పిన్ హైరో 17



తిరిగి సహజ వ్యవసాయ పద్ధతుల వైపు మొగ్గు చూపుతున్న రైతులు

# పశుపోషణ, ప్రకృతి సేద్యం: రత్నగిరి రైతుల ఎంపిక

**రత్నగిరిలోని యువ రైతులు చిన్న తరహా సేద్యాన్ని పశుపోషణతో కలగలిపి వారి ప్రాంతంలోని జీవవైవిధ్యాన్ని విజయవంతంగా పరిరక్షించుకున్నారు. స్వల్పకాలిక ప్రయోజనాల కొరకు చూడకుండా ఈ యువకులు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ఆ ప్రాంతంలో ఎంతోమందికి విస్తరించారు.**

విల్లే పరీవాహక ప్రాంతం సాహ్యాద్రి కనుమల్లో పొందికగా ఇమిడిపోయి ఉంటుంది. ఈ ప్రాంతంలో మొట్ట మొదటిసారి 1980 లో ప్రారంభించిన వాటర్షెడ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఈ పరీవాహక ప్రాంతంలోని గ్రామాలను ఎన్నో విధాలుగా మార్చివేసింది. మొదటగా ఈ కార్యక్రమం ఏడాదిలో 12 నెలలూ నీరు లభ్యమయ్యేటట్లు చూసింది. చిన్న చెక్ డ్యాములు భూమిని పునరుద్ధరించాయి. బొగ్గు వ్యాపారం వలన బోసిపోయిన అడవులు, చెట్లు నాటడం వలన తిరిగి పచ్చదనంతో కళకళలాడాయి. తర్వాత ఈ కార్యక్రమం ఒక నగదు ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టింది. ప్రతి ఒక్కరూ మామిడి, జీడి మామిడి నాటడం మొదలుపెట్టారు. ఈ లేత తోటలను, అంటు మొక్కలను కాపాడానికి, స్థానికంగా ఉండే మేకలను తరిమికొట్టారు లేదా చంపేశారు. అలా శాశ్వతంగా స్థానికంగా నెలకొన్న పశుపోషణా వ్యవస్థకు విఘాతం కలిగింది.

అభివృద్ధి, పురోగతి తరచు ఆర్థిక ప్రమాణాల ద్వారా మాత్రమే కొలవడం జరుగుతుంది. వివిధ అభివృద్ధి కార్యక్రమాల సామజిక, పర్యావరణ ప్రభావాలు కనిపించడానికి కొంత సమయం పడుతుంది. ఒక్కోసారి కొన్ని కార్యక్రమాలు ఎంచుకోవడం ఒకింత కష్టతరమౌతుంది. దీర్ఘకాలిక సామజిక మరియు పర్యావరణపరమైన లక్ష్యాలను సాధించడం కోసం స్వల్పకాలిక ఆర్థికప్రయోజనాలను వదులుకోవలసివస్తుంది.

ఆంధ్రా సంస్థతో కలిసి పనిచేస్తున్న కొంతమంది ఈ ప్రాంతానికి చెందిన యువకులు మారుతున్న ప్రపంచపు ధోరణులలో పడిపోకుండా చిన్న తరహా వ్యవసాయాన్ని, పశుపోషణను సమాకలనం చేసి ఈ ప్రాంతంలోని జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి ప్రయత్నించారు.

విల్లె పరీవాహక ప్రాంతం చాలా ప్రసిద్ధి చెందిన వాటర్షెడ్ ప్రాంతం. కొంకణ్ ప్రాంతంలో 1990 ల్లో నీటి లభ్యత పెరిగినప్పటినుండీ, ఆ ప్రాంతంలోని పలువురు డైరీ ఫారాలు నడపాలని ఆశపడ్డారు. ఒక స్థానిక మంత్రి డైరీ కార్యక్రమాలు చేపట్టడానికి కొంత అధికమొత్తంలో నిధులను కూడా మంజూరు చేయించగలిగారు. అయితే ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి గ్రామస్థులెవరూ ముందుకు రాలేదు. కారణం, గ్రామంలో పనిచేయగల పురుషులంతా ముంబయిలో పనులకోసం వలస వెళ్ళిపోయారు. ఇంక పొలాల పని చూసుకునే బాధ్యత స్త్రీలమీద పడింది. పని భారం పెరగడంతో వారు కొన్ని రకాల పప్పుధాన్యాలు, కాయ ధాన్యాలు పేయడం మానుకున్నారు. వారి మగవారు పట్నం నుండి పంపిన డబ్బుతో ఆ ధాన్యాలు కొనుక్కోవడం వారికి సులువుగా ఉండేది. పశుపోషణ అంటే పని ఎక్కువ. పశువులకు ఎంతో సంరక్షణ, ఎంతో దాణా, నీరు కావల్సిఉంటుంది. వారివల్ల అవ్వని పనిని తలకెత్తుకుందుకు స్త్రీలు ఇష్టపడలేదు. అలా ఆ డైరీ కార్యక్రమం మెల్లగా వెనకపట్టింది.

## స్థానిక మానవ వనరులను వృద్ధి చేసుకోవడం

దాదాపు అదే సమయంలో ఒక పదిమంది యువకులు పశుఆరోగ్య కార్యకర్తలుగా ఆంత్రా (ఎ.ఎన్.టి.హెచ్.ఆర్.ఎ.) లో శిక్షణ పొందారు. ఆంత్రావారి శిక్షణ స్థానికజాతి పశువులకు, స్థానికంగా లభించే చెట్టుమందులకు ప్రాధాన్యత ఇస్తుంది. ఈ శిక్షణలో భాగంగా వ్యవసాయంలోను, పశుపోషణలోను వారి సాంప్రదాయ విజ్ఞానాన్ని తెలుసుకుని ఒకచోట కూర్చేసరికి ఈ పశుఆరోగ్యకార్యకర్తలకు వారి సాంప్రదాయ పద్ధతుల్లో, విజ్ఞానంలో నమ్మకం కుదిరింది. దీని మూలంగా ఈ యువకులు స్వల్ప కాలిక ఆర్థిక ప్రయోజనాల గురించి ఆలోచించకుండా వ్యవసాయాన్ని ఒక కొత్త కోణంలో చూడనారంభించారు. అయితే గ్రామస్థులు అంత త్వరగా వీరి దృక్పధాన్ని అంగీకరించలేదు.

గ్రామంలోనే పశువైద్య కార్యకర్తలు ఉండడంవలన కలిగే ప్రయోజనాన్ని గ్రామస్థులు గుర్తించడానికి చాలా సమయమే పట్టింది. ఎన్నోసార్లు గ్రామంలోని కోళ్ళు ఫౌల్ పాక్స్, సాల్మొనెల్లోసిస్ వంటి వ్యాధులబారినపడ్డప్పుడు ఈ పశువైద్య కార్యకర్తలు చెట్టుమందులిచ్చి, తరువాత సీజన్లో వాక్సినేషన్లు (టీకా మందులు) ఇచ్చి కోళ్ళను కాపాడారు. పెద్ద పశువులకు వాక్సినేషన్లు అందేలా వీరు స్థానిక పశువైద్యశాఖవారిని కోరారు. పశువులకు అవసరమైనప్పుడల్లా వీరు వెళ్ళి వారికి తెలిసిన చెట్టుమందుల గురించి చెప్పి, ఒకవేళ సమస్య మరీ తీవ్రంగా ఉందనిపించినప్పుడు పశువైద్యుల సహాయం తీసుకునేవారు. అలా క్రమంగా పశువుల మరణాలు తగ్గి ఆరోగ్యంగా తయారయ్యేసరికి గ్రామస్థులకు ఈ పశువైద్య కార్యకర్తలపై గురి ఏర్పడింది.

అయితే పశుపోషణ విషయంలో ఆ ప్రాంతంలో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉన్నట్లు స్పష్టమయ్యింది. నాణ్యమైన పశుగ్రాసం అందుబాటులో లేనందున పశుపోషణ ఆర్థికంగా లాభదాయకం కాదు. వాటర్షెడ్ కార్యక్రమం మూలంగా మేకలు మాయమయ్యాయి. గ్రామస్థులు వాటిని తిరిగి తెచ్చుకోవడానికి సుముఖంగా లేరు. ఇంటి పెరళ్ళలో కోళ్ళను పెంచుకోవడం ఒక్కటే వారికి మార్గంగా తోచింది. ఈ కోళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి ఆరోగ్య కార్యకర్తలు వారు చేయగలిగిందంతా చేశారు. ఈ కోళ్ళకు సకాలంలో టీకాలు వేయించి, దాణాను, నీటిని అందించి, అనారోగ్యం పాలైనప్పుడు సత్వరమే సంరక్షణ చర్యలు చేపట్టారు.

## మొదట వ్యవసాయం

వ్యవసాయానికి సంబంధించిన ఇతర అంశాలను తెలుసుకోవాలని ఈ పశువైద్య కార్యకర్తలు అనుకున్నారు. ఆ ప్రాంతంలో మామిడి, ముఖ్యంగా అల్ఫాన్సో మామిడి ప్రధానమైన వాణిజ్య పంట. చిన్న రైతులతో సహా అందరు రైతులూ వారి ఆదాయాన్ని పెంచుకోవడం కోసం మామిడి చెట్లను నాటసాగారు. దిగుబడులు బాగా వచ్చేందుకు, పంటను కాపాడుకోవడానికీ, హార్మోను రూపంలో, పురుగుమందుల రూపంలో రసాయనాలను పిచికారీ చేయడం మొదలుపెట్టారు. వీటివలన కలిగే దుష్పరిణామాల గురించి తెలియక డిసెంబరు నెలలో పెద్దఎత్తున పిచికారీలు జరుపుతుంటే ఆ ప్రాంతం అంతా రసాయనాలతో దట్టంగా పొగమంచులాగ కప్పబడిఉండేది. అప్పటికి పశువులకు చెట్టుమందులు పనిచేయడం చూసిన పశువైద్య కార్యకర్తలు, పంటల మీద కూడా చెట్టుమందులను వాడిచూడాలని అనుకున్నారు. ఒక శీతాకాలంలో వివిధ రకాల చెట్లమందులను కొంత కొంత పంట మీద ఉపయోగించి చూడగా, వారి ప్రయోగాలు మంచి ఫలితాలనిచ్చాయి. స్థానికంగా లభ్యమయ్యే వావిలాకు, తులసి వంటి వృక్ష కషాయాలు వివిధ నిష్పత్తులలో ఆవు మూత్రంతో కలిపి వాడగా రసాయనిక పురుగుమందులతో సరిసమానమైన ఫలితాలు పొందారు. ఇవి రసాయనిక మందులకన్నా తక్కువ విషపూరితమే కదా! ఈ విజయంతో పశువైద్య కార్యకర్తలు జీవ కీటక నాశినులను క్రమంతప్పకుండా తయారుచెయ్యడం, సీసాలలో నింపి ఆ ప్రాంతంలో అమ్మడం మొదలుపెట్టారు. రైతులకు పురుగుమందులు అమ్మే కంపెనీల ప్రతినిధుల నుండి వీరికి గట్టి పోటీ ఎదురయ్యింది.

వ్యవసాయోత్పత్తిని పెంచే మార్గాల కోసం చూస్తూ, వీరు వానపాము ఎరువు తయారీపై దృష్టిపెట్టి, కొన్ని వెర్మీకంపోస్టు యూనిట్లను నెలకొల్పారు. జి.ఐ.ఎఫ్. వారి స్మాల్ గ్రాంట్ ప్రోగ్రాం ద్వారా వీరు రత్నగిరి జిల్లాలోని తర్వాల్ గ్రామంలో ఆంత్రా నిర్వహిస్తున్న ఒక చిన్న బయోడైవర్సిటీ పార్కులో ఒక వెర్మీకంపోస్టు యూనిట్ మొదలుపెట్టారు. వానపాములను కూడా ఇతర జంతువులలాగే సంరక్షించుకోవాలన్న సంగతి ఈ బృందానికి అర్ధమవ్వడం వలన ఈ యూనిట్ బాగా పనిచేసింది. వెంటనే ఈ కార్యక్రమం ఆ ప్రాంతంలోని ఇతర గ్రామాలకి కూడా విస్తరించడం మొదలుపెట్టింది. జలస్వరాజ్ పథకం యొక్క స్థానిక దళంవారు 2005–2006లో, ఆ జిల్లాలోని 40 గ్రామాల్లో వెర్మీకంపోస్టింగ్ మరియు పెరళ్ళలో పౌల్ట్రీ పెంపకం గురించి శిక్షణ ఇవ్వవలసిందిగా ఈ బృందాన్ని కోరారు.

## స్థానిక ఆహారాల పునరుద్ధరణ

ఐ.ఐ.ఎం. అహ్మదాబాద్ కు చెందిన ఒక విద్యార్థి బృందం, 2005 లో ఆ ప్రాంతంలోని ఆహారంపైన, ఆహారభద్రతపైన ఒక చిన్న అధ్యయనం చేశారు. ఆ గ్రామం అధికమొత్తంలో మామిడిపళ్ళను, జీడిపప్పును ఎగుమతిచేస్తున్నప్పటికీ, సగటు చిన్న రైతు ఆదాయం కానీ, పోషణ కానీ పెరగలేదు. స్థానిక పోషణ వ్యవస్థలో ఇతర అంశాలతో బాటు తాజా కూరగాయలు కూడా లోపించినట్లు వీరు కనుగొన్నారు. ప్రజలు అనాదిగా పండిస్తున్న ఆకుకూరల సాగును మానిపేశారు కనుక గ్రామస్థులు బెల్గాం నుండి, కొల్హాపూర్ నుండి దిగుమతైన కూరగాయల మీద ఆధారపడసాగారు. ఖరీదు ఎక్కువ ఉండడమే కాక, ఎంతో దూరం నుండి రవాణా అవ్వడంవలన వీటి నాణ్యత తక్కువగా ఉండేది. ఈ నేపథ్యంలో స్థానిక ఆహార రకాలను పునరుద్ధరించడం, స్థానిక ఉత్పత్తిని పెంచడం కొత్త లక్ష్యం కాగా, అందులో స్థానిక విత్తనాలను పొందడం

మరొక పెద్ద సవాలుగా మారింది. ఇక్కడ కూడా రంగురంగుల ప్యాకట్లలో విత్తనాలు అందించే ప్రైవేటు కంపెనీలదే పైచేయిగా ఉండేది. రైతులకు వారి విత్తనాలను తరువాత సంవత్సరం వరకూ దాచి ఉంచుకోవడంగన్నా ఓ ప్యాకట్టు విత్తనాలను కొనుక్కోవడం సులువుగా అనిపించేది. పశువైద్య కార్యకర్తలు వివిధరకాల దేశవాళీ విత్తనాలను ఒక క్రమపద్ధతిలో సేకరించి వాటిని భద్రపరచుకునే స్థానిక పద్ధతులను గురించిన సమాచారాన్ని కూడా పొందుపరిచారు.

## వ్యవసాయ, పశుపోషణ వ్యవస్థలను కలగలపడం

వరిలో దిగుబడులు పెంచడానికి, స్థానిక పద్ధతులను, ఇతర పద్ధతులను బేరీజు వేశారు. దేశంలో అప్పటికే కొన్ని ప్రాంతాల్లో శ్రీ వరి సాగును కొన్ని స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. ఇందులో కొద్ది మార్పులతో జపనీస్ మెథడ్ గా పిలువబడే పద్ధతిని అప్పటికే కొంతమంది రైతులు పాటిస్తున్నారు. శ్రీ పద్ధతిలో ఎరువులను జాగ్రత్తగా వేయవలసిఉంది. ఈ పశువైద్య కార్యకర్తలు ఇతర కంపోస్టు తయారీ పద్ధతులను నేర్చుకున్నారు. పశు ఉత్పత్తులైన ఆవు పేడ, ఆవు మూత్రంతో పంచగవ్య, స్టార్టర్ సొల్యూషన్ వంటి సేంద్రీయ పెరుగుదల కారకాల తయారీ కూడా నేర్చుకున్నారు. మేక మూత్రంతో, గేదె మూత్రంతో కూడా వీరు ప్రయోగాలు చేశారు. అలా వ్యవసాయంలో పశుపోషణ పాత్ర ఏమిటో తేలింది. కానీ ఆ గ్రామస్థులు వారి పశువులన్నింటినీ అమ్మివేయడం వలన ఆ ప్రాంతంలో పశువుల ఎరువుకు తీవ్రమైన కొరత ఏర్పడింది. ఈ గ్రామాల్లోని చిన్న చిన్న వరిమళ్ళు దున్నే దేశవాళీ ఎడ్లకు, పశువుల ఎరువుకు యంత్రాలు, రసాయనాలు ప్రత్యామ్నాయాలు కాలేకపోయాయి.

స్థానికంగా అందుబాటులో ఉన్న విత్తనాలు, పంటలు, ఔషధ మొక్కలు, మూలికలను జాగ్రత్తగా ఎంపిక చేసి వ్యవసాయాన్నీ, పశుపోషణనీ మిళితం చేసే ప్రక్రియ క్రమంగా ఈ ప్రాంతంలో తిరిగి మొదలైంది. ఈ ప్రక్రియను రికార్డులలో రాసి ఉంచడం ద్వారా, లఘు చిత్రాలు తీయడం ద్వారా జాగ్రత్తగా పొందుపరిచారు. సాంప్రదాయ పద్ధతుల్లో ఆహార ప్రాసెస్సింగ్ కూడా స్వల్ప స్థాయిలో మొదలయ్యింది. అలా తయారైనవాటిల్లో కొన్ని ఎండబెట్టిన కోకుం, కోకుం షర్బత్, వాక్కాయ నిలవ పచ్చడి, మూలికలు, సుగంధద్రవ్యాలు మరియు జీడిపప్పులు. సాంప్రదాయ ఆహారాలు మాత్రమే వండే వంటల పోటీని వీరు ప్రతి యేటా నిర్వహిస్తారు. ఇలాంటి సంబరాలు జరుపుకోవడం వలన స్థానిక వైవిధ్యం యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేయడం జరుగుతుంది.

## ముందున్న ప్రయాణం

ఈ పశువైద్య కార్యకర్తలు రత్నగిరి ప్రాంతంలో ఒక స్వంత సహకార సంఘాన్ని రిజిస్టరు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. వారి పొలాల్లో ప్రాకృతిక సేద్యమే చేపడతామని ఒక పదిహేనుమంది ముందుకు వచ్చారు. వారి పొలాల్లో ఏ పంటలు పండించాలన్నది, ఎలా పండిస్తారన్నది వారి సహకార సంఘంలో నిర్ణయించుకుంటారు. ఈ సహకార సంఘం యొక్క ముఖ్యోద్దేశం ఏమిటంటే వీరందరూ కలిసి ఆలోచించి వివిధ ప్రయోగాలు చేపట్టి వాటి ఫలితాలను ఆ ప్రాంతం వారందరితో పంచుకుంటారు. ఆ ప్రాంతం ప్రత్యేకమైన జీవవైవిధ్యంతో అలరారుతోందనీ, అది వారి భవితకు ఎంతో మేలు చేయగలదనీ ఈ బృందంలోని సభ్యులకు తెలుసు.

సవాళ్ళు ఎదురౌతూనే ఉంటాయి. అడపా దడపా ఫియాన్ లాంటి తుఫానులు, వరదలూ వస్తూనే ఉంటాయి. లేదా వర్షాలు ఆలస్యమై పంటలు దెబ్బతింటాయి. ప్రతిపాదిత న్యూక్లియర్ పవర్ ప్లాంటు మరియు థర్మల్ పవర్ ప్లాంటు మామిడి, జీడి మామిడి తోటలకు ముప్పు కాగలవు. జాతి శక్తి అవసరాల ముందు రైతుల కలలు చిన్నవైపోవచ్చు. ఏదేమైనా వ్యవసాయ వ్యవస్థల, సాంప్రదాయ విజ్ఞాన వైవిధ్యం చాలా గొప్పది. ప్రజలు ఆ వైవిధ్య ఫలాలను అందుకోవడానికి సంసిద్ధంగా ఉన్నారు.

**Nitya Sambamurti Ghotge**
F, Lantana Gardens, NDA Road, Bavdhan
Pune- 411 021

E-mail: anthra.pune@gmail.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 2
మార్చ్ 2010



నారయణ్ జి. హెగ్డె మరియు, రాజేంద్ర కె. మాహులి



ఫోటో: బైఫ్

సన్నకారు రైతులకు సన్నజీవాలు

# జీవావరణానుకూల మేకల పెంపకంతో చిన్న రైతులకు సుస్థిర జీవనోపాధి

**ఏ మొక్కనైనా మేసెస్తాయని మేకలను పర్యావరణానికి శత్రువుగా పరిగణిస్తారు. కానీ పేద ప్రజలకు మేకల పెంపకం ఇప్పటికీ ఒక ప్రధానమైన జీవనాధారం. పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే, పేద ప్రజలకు మేకల పెంపకంలో సహాయపడాలన్న జంట లక్ష్యాలతో బెయిఫ్ సంస్థ ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది.**

పశ్చిమ బెంగాల్ లో బుర్ద్వాన్ మరియు బన్కురా జిల్లాలలోని ప్రజలకు మేకల పెంపకం ఒక ముఖ్యమైన వ్యాపకం. ఈ పెంపకందార్లలో చాలామందికి భూమి లేదు. ఉన్నా ఏదో కొద్దిపాటి భూమి మాత్రమే ఉండి పేదరికంతో జీవిస్తూ ఉన్నారు. కొన్ని గ్రామాల చుట్టూ అడవులు ఉండడం వలన పశువులకు మేత బాగా దొరికేది. అయితే ఈ మేకల పెంపకందార్లకు చూలు కట్టించడం, మేకల ఆరోగ్యం, మార్కెటింగ్ వంటి విషయాల మీద అంత అవగాహన లేనందున జీవాలు చచ్చిపోయేవి. మేకల పెంపకంతో జీవనం సాగించడానికి వీరు చాలా కష్టపడేవారు.

## ఒక చొరవ

అభివృద్ధికై పనిచేసే బెయిఫ్ సంస్థ అప్పడున్న పరిస్థితిని తెలుసుకుని, దానిని మెరుగుపరచడానికి గుజరాత్, రాజస్థాన్, కర్నాటక మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మేకల పెంపకం విధానాలను అధ్యయనం చేశారు. ఈ అధ్యయనం ఆధారంగా బెయిఫ్ సంస్థ, మేకల జాతిని అభివృద్ధిచేయడం, ఆహారాన్నివ్వడం, ఆరోగ్య పరిరక్షణ, మార్కెటింగ్ వంటి అంశాలపై దృష్టిపెడుతూ ఒక సుస్థిర మేకల పెంపకం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. బుర్ద్వాన్ జిల్లాలోని రైనా మరియు కంక్ష బ్లాకులు, బంకురా జిల్లాలోని రాణిబంధ్, రాయపుర్ బ్లాకులలోని 135 గ్రామాలకు చెందిన 10,000 మంది పెంపకందార్లకు పైగా ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది.

బుర్ద్వాన్ లోని దీపన్ యువ ఘోష్టి, బన్కురా లోని సోషియో-ఎకనామిక్ డెవల్ప్మెంట్ పొగ్రామ్ అన్న స్థానిక స్వచ్ఛంద సంస్థలు, బెయిఫ్ మరియు ఎనిమల్ రిసోర్సెస్ డెవలప్మెంట్ (ఎ.ఆర్.డి) కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేశాయి. ప్రజననానికి అవసరమైన పోతులను ఎంపిక చేయడంలో, ఫీల్డ్ లో పనిచేసే కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడంలో, ముఖ్యమైన వ్యాధులనుండికాపాడే

టీకాలు ఇవ్వడం వంటి వైద్యసేవలను అందించడంలో, అవసరమైనప్పుడు పశువైద్య సేవలను అందించడంలో ఎ.ఆర్.డి. సాంకేతిక తోడ్పాటునిచ్చింది. కార్యక్రమాన్ని అమలుచేయడంలో స్థానిక ఎన్.జి.ఓ.లు బాధ్యతతీసుకున్నాయి.

మేకల పెంపకందార్లను మేకల పెరుగుదలను, ఆరోగ్యాన్ని పెంపొందించే ఉత్తమ ఆచరణ పద్ధతులను అవలంభించేలా ప్రోత్సహించడానికి మేకల పెంపకంలో అనుభవం ఉన్న ఫీల్డ్ గైడ్లను గుర్తించారు. ముందు ముందు ఇతరత్రా వేరే అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడానికి వీలుగా ఈ ఫీల్డ్ గైడ్లనందరినీ ఒకే గ్రామం నుండి ఎంపిక చేశారు. ఒక్కో ఫీల్డ్ గైడ్ కు, ఆ గ్రామాల్లో ఉన్న మేకల పెంపకందార్లనుబట్టి ఒకటి, లేదా రెండు గ్రామాల బాధ్యత అప్పచెప్పారు. ప్రజననం, మేతలు, ఆరోగ్యం, మార్కెటింగ్ వంటి ఎన్నో అంశాలలో వీరికి శిక్షణ ఇచ్చారు. ప్రతినెలా ఈ ఫీల్డ్ గైడ్లకు శిక్షణనివ్వడం ఈ ప్రాజెక్టుకు ఎంతో బలాన్ని చేకూర్చింది.

### మేకల పెంపకందార్ల బృందాల ఏర్పాటు

మేకల పెంపకందార్లను 5 నుండి 7 సభ్యులు గల బృందాలుగా ఏర్పాటు చేశారు. మేకల పెంపకంలో అనుభవం ఉన్న ఎస్.హెచ్.జి. మహిళలను ఎంపిక చేశారు. తరచు కలిసి మాట్లాడే అవకాశం ఉండేలా దగ్గర దగ్గరలో నివసించే వారు ఒక బృందంలో ఉండేలా ఎంపిక చేశారు. ఒక్కో బృందానికి 'ముఖియా' అని ఒక్కో నాయకుడు/నాయకురాలు ఉంటారు. మేకలకు పెట్టే మేత, మేత ఉత్పత్తి, మినరల్(ఖనిజ) మిశ్రమాలని, కాన్సంట్రేట్లను మేపడం, వసతి ఏర్పాటు, ఆరోగ్యం వంటి ఉత్తమ ఆచరణ పద్ధతులలో సభ్యులకు శిక్షణ ఇచ్చారు. వారి వారి మందల బాగోగులను చూసుకునే బాధ్యత ఆ యా మేకల పెంపకందారులదే.

ఈ బృందాలు ప్రతినెలా సమావేశమౌతాయి. ఈ సమావేశాల్లో మేకల పోషణ, ఆరోగ్య సంరక్షణ, జరిపించిన వాసెక్టమీలు, మేకలు చనిపోవడానికి గల కారణాలు, అమ్మకం అయిన మేకల సంఖ్య, వచ్చిన ధర వంటి విషయాలు సభ్యులు చర్చించుకుంటారు. మేలైన యాజమాన్య పద్ధతులు పాటించేలా సభ్యులను ప్రోత్సహిస్తారు. వారి ఆదాయాన్ని పెంచుకోవడానికి వారికి సూక్ష్మ ఋణాలు, ఇన్పుట్ల కొనుగోలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు సమిష్టిగా మార్కెటింగ్ చేసుకోవడం వంటివి ఏర్పాటు చేశారు.

### మేపడం పైన, పశుగ్రాస ఉత్పత్తిపైన ప్రదర్శనలు

ఎంపిక చేసిన మేకల పెంపకందార్లకు కాన్సంట్రేట్లు, మినరల్ మిశ్రమాలు, పచ్చిమేత మేపడంలో, అవసరమైన ఇన్పుట్లు, సాంకేతిక సలహాలతో క్షేత్ర ప్రదర్శనలు ఇచ్చారు. స్థానికంగా లభ్యమయ్యే మేతలను మేకలకు అనుబంధ ఆహారంగా ఇవ్వవలసిందిగా ఫీల్డ్ గైడ్లు మేకల పెంపకందార్లకు నిరంతరం సలహా ఇస్తూండేవారు. వివిధ మేత పద్ధతుల వలన కలిగే ప్రయోజనాలను నమోదుచేసేందుకు ఈ ట్రయల్స్ లో ఉన్న మేకల బరువు తరచు తూచమని పెంపకందార్లకు చెప్పేవారు.

### జాతుల అభివృద్ధి

మేకల జాతుల గురించి, వాటి ఉత్పత్తిని పెంచే ఉత్తమ పద్ధతుల గురించి మేకల పెంపకందారులకు అంత పరిజ్ఞానం లేదు. బంకురా, ముర్షిదాబాద్, పురులియా మరియు బర్ద్వాన్ జిల్లాలలో బ్లాక్ బెంగాల్ అన్న బెంగాల్ లో పుట్టిన జాతి మేకలు ఉండేవి. ఈ జాతి మేకలు నాణ్యమైన మాంసానికి, చర్మానికి ప్రశస్థి. స్థానికంగా మరెన్నో రకాల బ్లాక్ బెంగాల్ జాతి మేకలుండడం వలన విచక్షణా రహితంగా సహజ ప్రత్యుత్పత్తి జరిగేది. కాబట్టి ఒక్కో బృందానికి శ్రేష్టమైన విత్తనపు పోతులను సభ్యుల యొక్క ఆడ మేకలను దాటించడానికి ఇచ్చారు. ఈ విత్తనపు పోతులు ఉత్తమ జన్యు లక్షణాలను కలిగి అచ్చమైన బ్లాక్ బెంగాల్ లక్షణాలు కలిగి ఉంటాయి.

### ఆరోగ్య పరిరక్షణ

మేకల పెంపకందార్లకు వాక్సినేషన్ (టీకాలు వేయించడం) గురించి, డీవర్మింగ్ (ఏలిక పాములు నిర్మూలనకు మందివ్వడం) గురించి తెలియదు. తత్ఫలితంగా చాలా కుటుంబాలవారు, వారి మేకలను పోగొట్టుకుని అసలు మేకల పెంపకాన్నే మానుకున్నారు. మోతాదుకు ఒక్క రూపాయ కన్నా తక్కువ ఉన్న ఏలికపాముల మందును ప్రాజెక్టు వారు కొని మేకలకు వెయ్యడానికి ఫీల్డ్ గైడ్లకి ఇచ్చారు. వాక్సినేషన్ మరియు డీవర్మింగ్ ప్రవేశపెట్టడం వలన మరణించే మేకల సంఖ్య ఒక్కసారిగా 5 శాతానికి తగ్గిపోయింది. 'ప్రాణి బంధు' ల సహాయంతో, మరియు ఏ.ఆర్.డి. డిపార్ట్మెంట్ వారి సహాయంతో గ్రామాలవారీగా క్రమంతప్పక క్యాంపులు జరిగేవి.

పొలం పనులు తక్కువగా ఉన్నప్పుడు విధిగా గోట్ (మేకల) ర్యాలీలు నిర్వహించేవారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెంపకందార్లు ఉత్పత్తి చేసిన ఉత్తమజాతి మేకలను ప్రదర్శించడం, మంచి ఫలితాలను సాధించిన పెంపకందార్ల అనుభవాలను గ్రామస్థులతో పంచుకోవడం ఈ గోట్ ర్యాలీల ఉద్దేశ్యం. మంచి నాణ్యతకల మేకలకు మంచి ధర పలకడానికి కూడా ఈ గోట్ ర్యాలీలు ఒక

## మేకల పెంపకంలోని ఆదాయ వ్యయాలు

సగటు మేకల పెంపకందారు మందలో 6 నుండి 8 మేకల వరకూ ఉంటాయి. వీటిలో మూడు ఆడ మేకలు, రెండు మగ పిల్లమేకలు, రెండు ఆడ పిల్లమేకలు ఉంటాయి. వీటితో ఆ పెంపకందారు కుటుంబం ఏటా తొమ్మిది మేక పిల్లలను పొందుతుంది. ఆరోగ్య స్థాయి బాగా ఉన్నట్లైతే ఆ మందలో ఎనిమిది మేకలవరకూ బతకవచ్చు. వీటి (నాలుగు మగ + నాలుగు ఆడ) అమ్మకంద్వారా ఏడాదికి రూ.6,800 నుండి 7,000 వరకూ లభిస్తుంది. పది, పన్నెండు నెలలున్న మగ మేకపిల్లలు రూ.1,200 నుండి 1,500 వరకూ అమ్ముడుపోగా ఆడ మేకపిల్లలు రూ. 1000 నుండి 1,200 వరకూ అమ్ముడుపోతాయి. దాటించడానికి, వాక్సినేషన్ కి, డీవర్మింగ్ కీ, చికిత్సకీ, రూ. 200 చొప్పున అయిన ఖర్చు పోగా, ఒక కుటుంబానికి లభించే సాలీన నికర ఆదాయం రూ. 7000 నుండి రూ. 8000 వరకూ ఉంటుంది. ఈ ఆదాయం పెరగడానికి తోడ్పడే అంశాలు పుట్టిన మేకపిల్లల బరువులో పెరుగుదల, మేక పిల్లల సంఖ్య, మెరుగైన పెరుగుదల తరబడి, తగ్గిన మరణాల సంఖ్య, మరియు మార్కెట్లో బేరసారాలు బాగా జరపడం వలన లభించే అధిక ధర వంటివి. ఉమ్మడి భూముల్లోనూ, సొంత భూముల్లోనూ పచ్చిమేత పుష్కలంగా దొరుకుతున్నందువలన, సాధారణంగా ఈ పెంపకందారులు దాణా మీద, మేత మీదా ఏమీ ఖర్చుపెట్టరు.

వేదికగా పనికివస్తాయి. ప్రాజక్టు అమలులేని గ్రామాలలోని వారు కూడా ఈ గోట్ ర్యాలీలకు హాజరౌతారు.

### మార్కెటింగ్

చాలామంది పెంపకందార్లు మేకలను వారికి నగదు అవసరమైనప్పుడు స్థానిక వర్తకులకో, దళారులకో అమ్ముకుంటారు. మేక మాంసానికి లభించే ధర తెలియకపోవడంతో, బరువు తూచే అలవాటు లేకపోవడంతో వర్తకులు వీరిని ఎంతో మోసంచేసేవారు.

స్థానిక మార్కెట్లలో, ఇంకా చుట్టుపక్కల పట్టణాలలో ఉన్న పెద్ద మార్కెట్లలో బతికున్న మేకలకు, మేక మాంసానికి లభిస్తున్న ధరలగురించి మేకల పెంపకందార్లను ప్రాజెక్టు సిబ్బంది అప్రమత్తం చేశారు. వారి మేకల విలువను అంచనా వేసుకోవడం కొరకు వాటి బరువును తూచుకోవడానికి, వారందరికీ కలిపి ప్రాజెక్టువారు ఒక్కో గ్రామంలో ఒక్కో స్ప్రింగ్ బ్యాలన్స్ ను ఉంచారు. ఫీల్డ్ గైడ్లు మధ్యమధ్యలో ఒక్కొక్కరి ఇంటికి వెళ్ళి, వారి మేకలను తూచి వాటి విలువను అంచనా వేసేవారు.

సాధారణంగా గ్రామస్థులు వారి మేకలను ఎప్పుడు అమ్మాలన్నది ముందుగానే నిర్ణయించుకుని ఉంటారు. పోతులకు భీమా చేయిస్తారు. పంట సాగు కాలంలో, డబ్బులు తక్కువగా ఉన్నప్పుడు వాసెక్టమీ చేయించిన మేకలను అమ్ముతారు. సాధారణంగా వీటిని వ్యవసాయానికి కావలసిన విత్తనాలు, ఎరువులు వంటివి కొనడానికి వాడతారు. పండగరోజుల్లో బ్లాక్ బెంగాల్ జాతి మేకలకు చాలా గిరాకీ ఉంటుంది. చర్మం రంగు మీద, నాణ్యత మీద ధర ఆధారపడి ఉంటుంది. బతికి ఉన్న మేకకు కేజీకి రూ. 120 నుండి 125 వరకూ లభిస్తుంది. విత్తనపు పోతుకు రూ. 2,000 నుండి 3,000 వరకూ లభిస్తుంది. ఒక్కోసారి అంతకన్నా ఎక్కువ కూడా లభించవచ్చు.

పెంపకందార్లను అవసరానికి అమ్ముకునే స్థితి నుండి తప్పించడానికి ఎస్.హెచ్.జి.ల ద్వారా సూక్ష్మ ఋణాలను అందచేసే ఏర్పాటు జరిగింది. సాధారణంగా మేకలను సేరుగా మాంసం అమ్మే కసాయివానికి కాని, పట్టణాల్లోని పెద్ద మార్కెట్లలో కానీ అమ్మినప్పుడు అధికధర లభిస్తుంది. కానీ చాలామంది మహిళాపెంపకందార్లకు ఈ విధంగా సేరుగా అమ్ముకోవడం కుదరదు. అంతేకాక వచ్చిన పైకం మొత్తం తమకు ఇవ్వరన్న భయంతో వీరు వారి భర్తల ద్వారా కూడా ఈ మేకలను అమ్ముకోవడానికి ఇష్టపడరు. అందువలన అందరూ కలిసి పెద్ద మార్కెట్లలో అమ్ముకునేలా మేకల పెంపకందార్లను ప్రాజెక్టువారు ప్రోత్సహించారు.

### ముగింపు

వారి జీవనోపాధి పరిస్థితులను మెరుగుపరచుకోవాలంటే పేద ప్రజలకు మేకల పెంపకం ఎంతో ముఖ్యం. గ్రామీణ పురుషులూ, స్త్రీలూ కూడా ఈ మేకల పెంపకాన్ని చేపట్టవచ్చు. మేక పెంట ద్వారా పచ్చిక భూములు సారవంతమౌతాయన్న విషయం అందరూ మర్చిపోతారు. ఉత్పాదకత పెరిగితే పెంపకందార్లు వారు పెంచుకునే జీవాల సంఖ్య తగ్గించుకుంటారు. ఫలితంగా జీవావరణం మీద ఒత్తిడి తగ్గుతుంది. ఎస్.హెచ్.జి. సభ్యుల మధ్య ఏర్పడిన సన్నిహిత సంబంధాల వలన వారి సామర్థ్యాలు పెరిగి వారు ఇతర సామాజిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే అవకాశం ఉంటుంది.

ముఖ్యంగా మేకల పెంపకంపైనే ఆధారపడి బతుకుతున్న చిన్న రైతులకు, నిరుపేద ప్రజలకు తోడ్పడడానికి మేకల అభివృద్ధికి ప్రాముఖ్యత కల్పించాలి. అదే సమయంలో జీవవైవిధ్యానికీ, పర్యావరణానికీ, ఎటువంటి హానీ కలుగకుండా కూడా ఎంతో జాగ్రత్తపడాలి.

**Narayan G Hegde** and **Rajendra K Mahuli**
BAIF Development Research Foundation,
NH No 4, Warje, Pune – 411 058

E-mail: baif@vsnl.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 2 మార్చ్ 2010

## Issues and Themes of LEISA INDIA Published in English 1999-2005

V.1, No. 1, 1999 - Markets for LEISA and Organic products
V.1, No. 2, 1999 - Stakeholders in Research
V.1, No. 2, 1999 - Restoring biodiversity

V.2, No. 1, 2000 - Desertification
V.2, No. 2, 2000 - Farmer innovations
V.2, No. 3, 2000 - Farming in the forest
V.2, No. 4, 2000 - Monocultures towards sustainability

V.3, No. 1, 2001 - Coping with disaster
V.3, No. 2, 2001 - Go global stay local
V.3, No. 3, 2001 - Lessons in scaling up
V.3, No. 4, 2001 - Biotechnology

V.4, No. 1, 2002 – Managing Livestock
V.4, No. 2, 2002 - Rural Communication
V.4, No. 3, 2002 - Recreating living soil
V.4, No. 4, 2002 - Women in agriculture

V.5, No. 1, 2003 - Farmers Field School
V.5, No. 2, 2003 - Ways of water harvesting
V.5, No. 3, 2003 - Access to resources
V.5, No. 4, 2003 – Reversing Degradation

V.6, No. 1, 2004 - Valuing crop diversity
V.6, No. 2, 2004 - New generation of farmers
V.6, No. 3, 2004 - Post harvest Management
V.6, No. 4, 2004 - Farming with nature

V.7, No. 1, 2005 - On Farm Energy
V.7, No. 2, 2005 - More than Money
V.7, No. 3, 2005 - Contribution of Small Animals
V.7, No. 4, 2005 - Towards Policy Change

డా. వీణా విద్యాధరన్ మరియు డా. మనోజ్ కుమార్ తివారి

# విత్తననిధుల ద్వారా ఆహార అధిపత్యాన్ని సాధించిన గిరిజన మహిళలు

**సాంప్రదాయ విత్తనాలను సంరక్షించుకోవడం ద్వారా బారన్ జిల్లాకు చెందిన ఆదివాసి తెగలు ఆహారంపై వారి అధిపత్యాన్ని తిరిగి సంపాదించుకున్నారు. విత్తనాలను విత్తననిధులలో నిలువచేసుకోవడానికి వారు విత్తనాలు దాచుకునే సాంప్రదాయ పద్ధతులను పునరుద్ధరించుకున్నారు. ఈ విత్తననిధుల ఏర్పాటు వలన కరువు సమయాలలో కూడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.**

బారన్ జిల్లలోని షాబాద్ బ్లాకు రాజస్థాన్ లోకెల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఈ గిరిజన బ్లాకులోని జనాభా అంతా గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తోంది. షెడ్యూల్డ్ తెగలలో అన్నింటికన్నా ప్రధానమైనవి సహారియా మరియు భిల్ల్ తెగలు. గోధుమ, మొక్కజొన్న, సజ్జ వారి ప్రధాన ఆహారం. సహారియాలు ప్రధానంగా అడవుల మీద ఆధారపడి బతుకుతారు. వారికి వ్యవసాయం మరీ అంత ముఖ్యం కాదు. ఖరీఫ్ లో మొక్కజొన్నె, సజ్జ, నువ్వులు, మినపప్పు, సోయాబీన్, కందిపప్పు మరియు పేరుశనగ సాగుచేస్తారు. శీతాకాలంలో సాగుచేసే పంటలు శనగలు, ఆవాలు మరియు గోధుమలు. కనిపించని నిరుద్యోగ సమస్య వలన, ఉపాధి అవకాశాలు లేనందున గ్రామస్థులు పెద్ద ఎత్తులో పట్టణాలకు వలసపోతున్నారు.

తక్కువ కొనుగోలు శక్తి, దానికి తోడు భూమి, పశువుల యొక్క తక్కువ ఉత్పాదకత, సహజ మరియు ఆర్థిక వనరులు అందుబాటులో లేకపోవడం, పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడి వ్యయం, వ్యవసాయ ఉత్పత్తులకు లభించే తక్కువ ధర, అనిశ్చిత వాతావరణ పరిస్థితులు వంటి కారణాల వలన ఈ ప్రాంతంలో ఆహారభద్రత కరువయ్యింది. ఈ పరిస్థితి కరువు సమయాల్లో మరింత తీవ్రమై ప్రజలు ఊదలు తిని బతకవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

మహిళలు నిర్వహిస్తున్న విత్తన నిధులు



# పటం.౧: సాంప్రదాయ ఆచరణ పద్ధతులు

| పంట | ఆదివాసి పద్ధతులు |
|---|---|
| మొక్కజొన్న<br>సజ్జ<br>జొన్న<br>నువ్వులు, ఆవాలు, పెద్ద ఆవాలు | • నాణ్యమైన కండెల ఎంపిక<br>• కండెలను 8-10 తేమ శాతం వరకూ ఎండబెట్టడం<br>• ఎండిన కండెలను వేపాకులతోను, బూడిదతోను కలపడం<br>• స్థానికంగా తయారు చేసిన పొనకలలో నిలువ చేయడం |
| శనగ, సోయాచిక్కుడు<br>వరి<br>రాలి (ఒక రకం వరి) | • పెద్దపైన, నాణ్యమైన గింజలను ఎంపిక చేసి ఎండబెట్టడం<br>• ఎండిన ధాన్యాన్ని వేపాకులతోను, బూడిదతోను కలపడం<br>• స్థానికంగా తయారు చేసిన పొనకలలో నిలువ చేయడం |
| మినుము<br>పెసలు<br>కంది | • పెద్దపైన, నాణ్యమైన గింజలను ఎంపిక చేసి ఎండబెట్టడం<br>• ఎండిన విత్తనాలను ఎర్రమట్టి ముద్దతో కలపడం<br>• స్థానికంగా తయారు చేసిన పొనకలలో నిలువ చేయడం |

వ్యవసాయం వారికి అనుబంధ వ్యాపకం కాబట్టి సహారియా తెగవారికి తరువాత సీజన్లకు విత్తనాలు దాచుకునే అలవాటు లేదు. కొద్దిమంది గ్రామస్థులు మాత్రం విత్తనాలు దాచుకోగా, ఇతరులు విత్తనాలను పంట పెట్టే సమయాల్లో షాపుల్లోను, ఇతర గ్రామస్థుల వద్ద, అధిక ధర ఇచ్చి కొనేవారు. తరచు తరువాత సీజన్లకు 'విత్తనాలు'గా దాచుకున్న గింజలను కరువు సమయాల్లో 'ధాన్యం'గా వాడవలసిన పరిస్థితి ఏర్పడి, విత్తనాలు వేయవలసినప్పుడు వారి దగ్గర అసలు విత్తనాలే లేకపోవచ్చు. మంచి నాణ్యత గల విత్తనాలు లేకపోవడం కూడా తక్కువ ఉత్పత్తికి ప్రధాన కారణం. అంతేకాక, జన్యు మార్పిడి విత్తనాలతో విత్తనాల మార్కెట్ బహుళజాతి సంస్థల చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఈ నేపథ్యంలో సాంప్రదాయ విత్తనాలను, రకాలను సంరక్షించుకోవడం జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకోవడానికి, ఉత్పత్తికి అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచుకోవడానికి ఎంతో అవసరం.

గిరిజనుల విత్తనాల సమస్య తీర్చడానికి, తిరిగి వారికి విత్తనాలపై పట్టు ఏర్పరచి, ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో సికోడెకాన్ (సి.ఇ.సి.ఒ.ఇ.డి.ఇ.సి.ఒ.ఎన్.) అనే ప్రభుత్వేతర సంస్థ, గిరిజన ప్రజలతో విత్తననిధులను మొదలుపెట్టించింది. సికోడెకాన్ (సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఎకనామిక్స్ డెవలప్మెంట్ కన్సల్టెంట్స్ సొసైటీ)సంస్థ ఈ కార్యక్రమాన్ని "పీపుల్స్ ఇనిషియేటివ్స్ ఫర్ ఫుడ్ సావరెనిటీ ఇన్ రాజస్థాన్ (రాజస్థాన్ లో ఆహార అధిపత్యానికి ప్రజలు చేసే ప్రయత్నాలు)" అన్న ప్రాజెక్టులో భాగంగా ఒ.సి.ఎ.ఎ. వారు 2006 జనవరి నుండి జూన్ మాసం వరకూ అందించిన తోడ్పాటుతో చేపట్టారు.

## విత్తననిధులను నెలకొల్పడం

విత్తనాల ఎంపిక, వాటి నిలువ, నిర్వహణలో మహిళలదే ప్రధాన పాత్ర కాబట్టి, విత్తననిధుల నిర్వహణకు వారిని సికోడెకాన్ సంస్థవారు స్వయంసహాయక బృందాలుగా (ఎస్.హెచ్.జి.) ఏర్పరిచారు. విత్తననిధుల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి వీరిని సన్నద్ధం చేశారు. వీరిలో కొంతమందిని ఎంపిక చేసి విత్తననిధుల నిర్వహణలో శిక్షణ ఇచ్చి బన్స్వార లోని విత్తననిధి సందర్శనకు తీసుకొని వెళ్ళారు.

విత్తననిధి కమిటీలను ఏర్పరిచారు. కమిటీ తీసుకున్న నిర్ణయాలను, చర్యలను అన్నింటినీ ఎస్.హెచ్.జి. రికార్డుల్లో రాసి ఉంచుతారు. ఈ ప్రజాసంస్థ యొక్క సుస్థిరాభివృద్ధికి అవసరమైన నియమ నిబంధనలను ఎస్.హెచ్.జి. లే నిర్ణయిస్తాయి.

విత్తనాల నిలువకు సంబంధించిన అన్ని నిర్ణయాలు, అంటే ఇంకా ఎక్కువ విత్తనాలను నిలువచేసుకోవాలా, లేదా, గ్రామంలో అవసరమైన వారికి విత్తనాలను పంచిపెట్టాలా అన్న నిర్ణయాలను తీసుకునే పూర్తి అధికారం కమిటీకి ఉంటుంది. సేకరించిన విత్తనాలను ఎస్.హెచ్.జి. సభ్యుల అవసరాల మేరకు పంచిపెట్టబడతాయి. మిగులు విత్తనాలను ఎస్.హెచ్.జి. సభ్యుల అనుమతితో అవసరంలో ఉన్న ఇతర రైతులకు ఇస్తారు. ఈ ప్రక్రియలో విత్తనాలను తిరిగి సేకరించి, వారి విత్తననిధులను నింపుకోవలసిన బాధ్యత ఎస్.హెచ్.జి.లదే. ఈ విత్తనాల లావాదేవీలను పొందుపరచే విధానాన్ని రూపొందించి, ఈ లావాదేవీలను రికార్డుల్లో ఎక్కించడంలో ఈ బృందాలకు సికోడెకాన్ సంస్థవారుశిక్షణ ఇచ్చారు.

విత్తనాలను అమ్మగా వచ్చిన మొత్తాన్ని ఎస్.హెచ్.జి.ల ఎకౌంట్ లో వేస్తారు. ఈ కమిటీలు 'దాదా' అనే పద్ధతిని పాటిస్తాయి. ఈ పద్ధతిలో ఒక కేజీ విత్తనాన్ని ఒకటిన్నర కేజీ విత్తనాలతో భర్తీ చేస్తారు. ఎక్కువగా సజ్జ, మొక్కజొన్న విత్తనాలు నిలువ చేస్తారు. పప్పుధాన్యాల వంటి విత్తనాలు కూడా నిలువ చేయాలని ఈ కమిటీల సంకల్పం.

## విత్తనాలను నిలువ చేసుకునే పద్ధతులు

మహిళలు వారి సాంప్రదాయ విత్తన నిలువ పద్ధతులను పునరుద్ధరించుకున్నారు. ఉదాహరణకి అంఖో లో, ఎస్.హెచ్.జి. సభ్యులు తెల్ల మొక్కజొన్న విత్తనాలు నిలువ చేయడానికి కంకులతో బాటు నిలువ చేయడమే ఉత్తమమైన పద్ధతని నిర్ణయించుకున్నారు.

గ్రామస్థులు సియారి కలపతో పొనక (బుట్ట) చేసి, దానికి బంక మట్టి, మామూలు మట్టి, ఆవు పేడ, గడ్డి కలిపిన ముద్దతో లోపల, బయటా పూస్తారు. కొంతమంది ఈ ముద్దకు పురుగులను పారద్రోలే గుణమున్న మేక మూత్రాన్ని కూడా చేరుస్తారు. ఒక 15–20 రోజులలో ఈ పొనక వాడడానికి సిద్ధమౌతుంది. నిలువచేయడానికున్న విత్తనాలను బట్టి, అవసరాన్ని బట్టి ఈ

పొనక పరిమాణం మారుతుంది. ఈ పొనకలకు పేప ఆకులతో పొగపెడతారు.

విత్తనశుద్ధికి స్థానికంగా లభ్యమయ్యే పేప ఆకులు, పెదురు కలప, బూడిద వంటివి వాడతారు. (వీరు పాటించే సాంప్రదాయ పద్ధతులు కొన్ని పటం.1 లో చూపబడ్డాయి)

జూన్ 2006 నాటికి అనుకున్న 50 గ్రామాలలో 49 విత్తన నిధులు నెలకొల్పబడ్డాయి. ఇవి వ్యక్తిగత స్థాయిలో విత్తనాలు నిలువచేసుకునే సదుపాయం ఉన్న కొంతమంది ఎంపిక చేసిన రైతుల ఇళ్ళలో ఉంచబడ్డాయి. ఈ ప్రయత్నం ద్వారా వివిధ రకాల పంటల విత్తనాలు, దాదపు 10,223 కేజీల విత్తనాలు సేకరించబడ్డాయి. అరవైనాలుగు ఎస్.హెచ్.జి. లకు చెందిన సుమారు 759 మంది మహిళలు లబ్ది పొందారు. ఆ ప్రాంతంలోని పంట విధానాన్ననుసరించి ఎస్.హెచ్.జి. సభ్యులకు అవసరమయ్యే మొక్కజొన్న, సజ్జ, మినుము, కందులు, ధనియాలు, పేరుశనగ, నువ్వులు, వరి పంటల విత్తనాలు ఈ విత్తన నిధులలో సేకరించడమైనది.

## ప్రభావాలు

సకాలంలో విత్తుకోగలగడం మరియు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండడం వలన అనూహ్యంగా పెరిగిన సాగు విస్తీర్ణం ఈ విత్తన నిధులవలన కలిగిన ప్రధానమైన ప్రయోజనాలు. విత్తననిధుల ఏర్పాటుకు ముందు కమాండ్ ఏరియాలోని ప్రజలు 20 మందిలో 15 మంది మాత్రమే పంట విత్తుకోగలిగేవారు. అదే ఇప్పుడు విత్తనాలు లభిస్తున్నాయి కాబట్టి అందరూ విత్తుకోగలుగుతున్నారు. సకాలంలో విత్తనం అందుబాటులో ఉండడం వలన, సాగు విస్తీర్ణం పెరిగింది. తద్వారా ఉత్పత్తి, అదాయం కూడా పెరిగాయి.

ఈ విత్తననిధుల వలన కరువు నుండి కూడా రక్షణ లభిస్తోంది. గతంలో కరువు వచ్చినప్పుడు రైతులకు విత్తుకోవడానికి గింజలు ఉండేవి కాదు. విత్తననిధుల ఏర్పాటుకి ముందు షాపూర్ రైతులు నల్ల వరిని మార్కెట్లో కొనుక్కోవలసి వచ్చేది. లేదా ఎవరి వద్దనుండైనా అప్పుగా తీసుకోవలసి వచ్చేది. ఈ రకం ఇప్పుడు విత్తననిధులలో నిలువ చేసుకునే తెల్ల రకం అంత పోషక విలువలు కలిగి ఉండదు. ఈ తెల్ల రకం తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఇస్తుంది.

ఇప్పుడు గ్రామంలోని ప్రజలందరూ బ్యాంకులోని విత్తనాలనే ఉపయోగిస్తున్నారు. సామూహిక వరి విత్తననిధిని చూసి కొంతమంది రైతులు వ్యక్తిగత స్థాయిలో గోధుమ విత్తననిధిని కూడా ఏర్పాటు చేసుకున్నారు. దీనివల్ల ఆ గ్రామాలలో విత్తనాలభద్రత మరింత పెరిగింది. షాపూర్ లోని విత్తననిధిని చూసి కొంతమంది రెతులు ఇద్దరు, ముగ్గురు రైతులు కలిసిన చిన్న జట్లుగా ఏర్పడి మరో నాలుగు విత్తననిధులు మొదలుపెట్టారు. పశువులకు పచ్చిమేత లభ్యత కూడా గణనీయంగా పెరిగింది.

విత్తనాల ఎంపిక, నిలువలో విశ్వాసం పెరిగినందున నిహల్ దేవి ఎస్.హెచ్.జి. ఆ ప్రాంతానికి కొత్తదైన సోయా చిక్కుడు పంటను పేయాలనుకుంది.

విత్తననిధుల నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి ఎస్. హెచ్.జి.లకు తెలుసు. వీటిలో తరచూ కరువు సంభవించి పంట నష్టపోయిన సందర్భాలలో విత్తనాలను రాబట్టుకోవడం, విత్తనాల యొక్క జన్యుస్వచ్ఛతను కాపాడుకోవడం ప్రధానమైనవి.

కృతజ్ఞతానివేదనం – ఆక్స్ఫాం (ఒ.ఎక్స్.ఎఫ్.ఎ.ఎం. – OXFAM)

**Dr. Veena Vidyadharan** and **Dr. Manoj Kumar Tiwari**
CECOEDECON, F-159-160, Institutional & Industrial Area, Sitapura-302022, Jaipur, India.

E-mail: cecoedecon@gmail.com; www.cecoedecon.org

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 11, సంచిక 4 సెప్టెంబర్ 2009

## Issues and Themes of LEISA INDIA Published in English 2006-2011

V.8, No. 1, 2006 - Documentation for Change
V.8, No. 2, 2006 - Changing Farming Practices
V.8, No. 3, 2006 - Knowledge Building Processes
V.8, No. 4, 2006 - Nurturing Ecological Processes

V.9, No. 1, 2007 - Farmers Coming together
V.9, No. 2, 2007 - Securing Seed Supply
V.9, No. 3, 2007 - Healthy Produce, People and Environment
V.9, No. 4, 2007 - Ecological Pest Management

V.10, No. 1, 2008 - Towards Fairer Trade
V.10. No. 2, 2008 - Living soils
V.10, No. 3, 2008 - Farming and Social Inclusion
V.10, No. 4, 2008 - Dealing with Climate Change

V.11, No. 1, 2009 – Farming Diversity
V.11, No. 2, 2009 – Farmers as Entrepreneurs
V.11, No. 3, 2009 – Women and food sovereignty
V.11, No. 4, 2009 – Scaling up and sustaining the gains

V.12, No. 1, 2010 – Livestock for sustainable livelihoods
V.12, No. 2, 2010 – Finance for farming
V.12, No. 3, 2010 – Managing water for sustainable farming

V. 13, No.1, 2011 – Youth in farming
V. 13, No.2, 2011 – Trees and farming
V. 13, No.3, 2011 – Regional food systems

■ శ్రీకాంత షెనాయ్ టి.వి.

# 'విలువ గొలుసుల'తో గ్రామీణ ఉపాధి

కర్ణాటకలోని లక్కవనహళ్ళి మరియు ఆ చుట్టుపక్కల మెట్టప్రాంతాల రైతులు ఒక ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాన్ని కనుగొన్నారు. ఆ ప్రాంతంలో పనిచేసే ఐ.డి.ఎఫ్. అన్న స్వచ్ఛంద సంస్థవారి జోక్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 'విలువ గొలుసుల' (వాల్యు చైన్) వలన కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఈ రైతులు వారి వ్యాపార దక్షతను పెంచుకుని, ఉత్పత్తులను లాభసాటిగా అమ్ముకొని, పట్టణాలకు కూలీలుగా వలసవెళ్ళడాన్ని తగ్గించుకున్నారు.



■ బుట్టలు అల్లడంలో తన సృజనను చూపుతున్న యువతి

"ఇప్పుడు మాకు కొంత ఆశాజనకంగా ఉంది. పొట్ట చేతపట్టుకుని పట్టణాలకు వలసపోవాల్సిన పనిలేదు. అయిదేళ్ళముందు, మాకు సంవత్సరంలో 60-70 రోజుల పని దొరకడం కూడా కష్టంగా ఉండేది. ఇప్పుడు మేమున్నచోటే మాకు 250 - 300 రోజుల పని దొరుకుతోంది. మా రోజు కూలి రూ.25 నుండి రూ.80-150 వరకూ పెరిగింది. ఇంతకు ముందు మేము చూసిన ప్రాంతాల్లో దావనగారే పెద్దగా అనిపించేది. ఇప్పుడు మేము చాలా పట్టణాలే చూశాము. నన్నిప్పుడు అందరూ దుబాయ్ శంకరమ్మ అంటారు. మిగతావారు ఢిల్లీ, ముంబాయ్, బెంగుళూరు ఎన్నోసార్లు వెళ్ళొచ్చారు. ఇప్పుడు మేమ్దైనా కావాలని కోరుకోవచ్చు. మా చిన్న చిన్న కలలను సాకారం చేసుకోగలమని మాకు నమ్మకం కూడా ఉంది" దుబాయ్ శంకరమ్మ

శంకరమ్మ మరియు లక్కవనహళ్ళి, ఆ చుట్టుపక్కలకు చెందిన ఆమె స్నేహితులు చెప్పే కబుర్లకు, వారి ఆనందానికి అంతే లేదు. ఆ గ్రామంలోని నేచురల్ ఫైబర్ క్లస్టర్ (సహజ నార కేంద్రం) కు విచ్చేసిన సందర్శకులతో వారి అనుభవాలను వారు అత్యంత ఉత్సాహంగా పంచుకుంటారు. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాకు చెందిన హిరియూర్ బ్లాకులోని లక్కవనహళ్ళి, కునికెరె, శీగెహట్టి, మాయసంద్ర, హుచ్చవనహళ్ళి గ్రామాలకు ఉపయోగపడే విధంగా రూపొందుతున్న సహజ నార కేంద్రం లో వీరంతా క్రియాశీలక సభ్యులు. ఈ గ్రామాలన్నీ ఏ ప్రత్యేకతా లేకుండా కేవలం మెట్టసాగుపై ఆధారపడ్డ గ్రామాలు. ఇక్కడి ప్రధాన పంట రాగి. అదీ ఒక్క పంటకాలంలో మాత్రమే వేస్తారు. అధిక సంఖ్యలో ఈ గ్రామాల్లో నివసించే వ్యవసాయ కూలీలకు, పొలం పనులు మరియు మేకల, గొర్రెల పెంపకం తప్పనించి వేరే ఏ ఇతర ఆదాయ మార్గం ఉండేది కాదు. సాధారణంగా ఖరీఫ్ లో పంటకోతలు పూర్తయ్యాక వీరు నీటిసాగు కింద ఉన్న ప్రాంతాలకు కానీ, పట్టణాలకు కానీ వలస వెళ్ళేవారు. ఈ గ్రామాల్లో త్రాగునీరు, వసతి సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, రవాణా సదుపాయం వంటి ఎన్నో కనీస మౌలిక సౌకర్యాలు కూడా ఉండేవికాదు.

మొదట్లో ఇటువంటి నిరుపేద కుటుంబాలలోని మహిళలను 'ప్రయోగ్' అన్న ప్రభుత్వేతర సంస్థవారు స్వయంసహాయక బృందాలు (ఎస్.హెచ్.జి.) గా ఏర్పరిచారు. భారతదేశ ప్రభుత్వం, కర్ణాటక ప్రభుత్వం 2001 లో చేపట్టిన ఒక మహిళా సాధికారతాకార్యక్రమంలో భాగంగా ఈ ఏర్పాటు జరిగింది. వారి సామాజిక, ఆర్థిక పురోగతి గురించి సరైన అవగాహన లోపించడం వలన చాలా ఇతర ఎస్.హెచ్.జి.ల వలెనే ఇవి కూడా విచ్ఛిన్నమయ్యే దశకు చేరుకున్నాయి. సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు మొక్కుబడిగా మారిపోయాయి. ఈ మహిళల ఆశలు అడుగంటి ఉన్న సమయంలో, అంటే 2002 లో, ఐ.డి.ఎఫ్. (ఇనిషియేటివ్స్ ఫర్ డెవలప్మెంట్ ఫౌండేషన్) అన్న మరో ప్రభుత్వేతర సంస్థ రంగంలోకి దిగి ఈ బృందాలను దత్తత తీసుకుంది. వ్యక్తిగతంగా కాక ఒక జట్టుగా ఈ మహిళలు ఎటువంటి సుస్థిర ఉపాధి కార్యక్రమాలు చేపట్టగలరో అన్నది ఈ సంస్థ అన్వేషించింది.

## భాగస్వామ్య అన్వేషణ

ఈ మహిళలకు ప్రభుత్వేతర సంస్థలమీద, ప్రభుత్వ అధికారుల మీద అంతగా నమ్మకం ఉండేది కాదు. "మేము ఇక్కడికి వచ్చినప్పుడు వీరితో కలిసిపనిచేయడం మాకు చాలా కష్టంగా ఉండేది. మా మటుకు మాకే ఈ మహిళలు వారి ఆదాయాన్ని

పెంచుకోవడానికి ఏమి చేయగలరో, ఏమి చేయలేరో అన్నది తెలిసేది కాదు. వారు అప్పటికప్పుడు వారికి డబ్బులు వచ్చే పరిష్కారాలు కావాలనుకునేవారు." అని గుర్తుచేసుకుంటారు ఐ.డి.ఎఫ్. ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలలో ఒకరైన శ్రీకాంత్ హెబ్బాల్. ఉన్న కొద్దిపాటి డబ్బుతో ప్రయోగాలు చేసేందుకు ఆ మహిళలు ఇష్టపడలేదు.

## నష్టాలు తగ్గించుకునే విధానం

ఆదాయాన్ని పెంచుసేందుకు ఏ ఏ కార్యక్రమాలను చేపట్టవచ్చో అన్నది అందరూ కలిసి ఆలోచించేందుకు ఐ.డి.ఎఫ్. జట్టు ఒక భాగస్వామ్య సమావేశం జరిపింది. ఒకవేళ వ్యాపారం బాగా జరుగకపోయినా నష్టాలు తక్కువ ఉండే విధంగా స్థానికంగా లభ్యమయ్యే వనరులు లేక నైపుణ్యాలతో జరిగే పనులను, స్థానికంగా మార్కెటింగ్ సౌకర్యం గల పనులను, అవసరమైనప్పుడు మహిళలు వ్యవసాయపు పనులు చెసుకోగలిగే వీలున్న పనులను, మొదట్లో అంతగా పెట్టుబడి అవసరంలేని పనులను మాత్రమే గ్రామస్థులు ఇష్టపడ్డారు. ఇవన్నీ నష్టాన్ని తగ్గించుకునేందుకు అవలంబించే సామాన్య పద్ధతులే.

## వ్యాపార ఆలోచన రూపకల్పన

ఆహార ప్రాసెస్సింగ్ నుండి చీపురుకట్టల తయారీ వరకూ ఎన్నో వ్యాపార ఆలోచనలను చర్చించుకుని చివరికి ఒక్క సహజ నార తీసే పనిని ఎంచుకున్నారు. ఆ ప్రాంతానికి ఈ వ్యాపారం కొత్త. ఆ గ్రామాల్లో చాలా కుటుంబాలు ప్రతి సీజన్లో పక్కనున్న మాండ్య, మైసూర్ జిల్లాలకు 'జమ్ముగడ్డి' (టైఫా గడ్డి) అనే నీటిలో పెరిగే గడ్డిని కోయడానికి వెళ్తారు. బాగా ముదిరిన పొడవాటి గడ్డిని కోసి, కట్టలు కట్టి బండి మీద గ్రామాలకు తీసుకుని వస్తారు. ఆ గ్రామాలలో ఎండ బాగా ఉండడం వలన ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. ఇదే వీరికి మంచి వనరు. ఈ గడ్డి కాడలను ఎండలో ఎండబెట్టి , సన్నని పుల్లల్లాగ చీల్చి, కట్టలు కట్టి హిరియూర్ లో అమ్ముతారు. ఈ బద్దలను వర్తకులు, రైతులు కొంటారు. వీటిని ఎక్కువగా తమలపాకు తీగలను వాటి సపోర్టుగా ఉండే చెట్లకు, గెడలకు కట్టడానికి ఉపయోగిస్తారు. మెత్తగా, ఎటు తిప్పితే అటు వంగే గుణం కలిగిఉన్న ఈ బద్దలు తమలపాకు తీగలను దృఢంగా కట్టిఉంచుతాయి కానీ వాటిని తెగకోయవు.  మట్టిలో కలిసిపోయే గుణం ఉన్న ఈ బద్దలు ప్లాస్టిక్ తీగలకు మంచి ప్రత్యామ్నాయం.

జమ్ముగడ్డి నారతో చాపలు, బుట్టలు వంటి పనికివచ్చే సరుకుల తయారీ చేపట్టవచ్చునన్న ఆలోచనను ఐ.డి.ఎప్. జట్టు, గ్రామస్థుల ముందుంచింది. ఐ.డి.ఎఫ్. నెట్వర్క్ లో పనిచేసే శ్రీ ఆనంద్ ధార్వాడ్కర్ అనే టెక్స్టైల్ ఇంజనీరు జమ్ముగడ్డినుండి, అరటి బోదెల నుండి నార ఎలా తీయచ్చో చూపించారు. జమ్ముగడ్డి నార, అరటి నార రెండూ కూడా విడిగా కానీ, ఇంకో నారతో కలిపి కానీ హాండీక్రాఫ్ట్స్ తయారు చెయ్యడానికి అనువుగా ఉన్నట్లు తెలుసుకున్నారు. వీటి నుండి తీసిన నారను జడలాగ అల్లి కానీ, మెలితిప్పి కానీ హాండీక్రాఫ్ట్స్ తయారీలో ఉపయోగించుకోవచ్చు. ఈ నారను హాండ్మేడ్ (చేతితో చేసిన) కాగితం తయారీలో కూడా వినియోగించవచ్చు. ఎండిన గడ్డిని నిలువుగా 5-10 పెడల్పు గల పాయలుగా చీల్చి వాటిని మెలితిప్పి పేనిన నారతో చాపలు అల్లుతారు.

ఈ పేనిన నారకు సులభంగా రంగులద్దవచ్చు. ఈ నారతో తయారు చేసిన ఉత్పత్తులు పూర్తిగా బయోడీగ్రేడబుల్, అంటే జీవ క్రియల ద్వారా విఛ్చిన్నం కాబడడం. అంతేకాక ఇవి ఒక విశిష్టమైన వ్యూతి (టెక్స్చర్) ను కలిగి ఉంటాయి. అలంకరణకి సంబంధించి సునిశితమైన దృష్టికలవారు దీన్ని చాలా ఇష్టపడతారు.



■ అరటి నారతో తయారుచేసిన వస్తువులు

అందుకని అందరూ కలిసి నిర్ణయించుకున్న వ్యాపార ఆలోచన ఏమిటంటే హాండీక్రాఫ్ట్స్ తయారు చేసే సంస్థలకు తాము నారను అమ్మడం. అయితే మహిళా సభ్యులకు మాత్రం వారు పడిన శ్రమకు తగినంత ప్రతిఫలం వస్తుందో లేదో అన్న అనుమానం లేకపోలేదు. పైపెచ్చు ఈ నారను పబ్లిక్ ట్రాన్స్ పోర్టు ద్వారా బెంగుళూరుకు రవాణా చేయవలసిఉంది.

## ఆలోచన నుండి ఆచరణకు

ఐ.డి.ఎఫ్. జట్టు ఎంతో నచ్చచెప్పిన మీదట ఒక 16 మంది మహిళలు జమ్ముగడ్డి, అరటి నార తీసే పని చేపట్టడానికి ముందుకు వచ్చారు. సభ్యులు వారి డబ్బులను, కొంత దాచుకున్నది, కొంత అప్పుగా తీసుకున్నది పెట్టి నారను వడికే రాట్నాన్ని కొన్నారు.

ఉత్పత్తి ఎగుడుదిగుడుగా ఉండేది. ఉత్పత్తి నాణ్యత సరిగా లేనందున, అధిక పరిమాణంలో లేనందున ఉత్పత్తి నిరాకరింపబడడంతో ఐ.డి.ఎఫ్. ఫీల్డు జట్టు మరియు సభ్యుల ఉత్సాహం సన్నగిల్లింది. ఏదో కొద్దిగా అమ్ముడుపోయినా పెద్ద ధర రానందున ఆదాయం అంతగా రాలేదు. చివరికి ఈ వ్యాపారంలో ఒక్క నలుగురే మిగిలారు. వారికి రోజుకు వచ్చే ఆదాయం ఎనిమిది రూపాయలే అయినా, ఆ సమయంలో వారికి రోజుకి ఇరవై రూపాయల కూలి లభిస్తున్నా వారు ఓర్పుగా ఇందులోనే ఉండిపోయారు. ఆ గ్రామంలో అరటి బోదెలు లభించవు కాబట్టి కోత సమయాల్లో వారు నీటి వసతి కింద ఉన్న ప్రాంతానికి 10-15 కి.మీ. తరలి వెళ్ళి అరటి బోదెలను తీసుకునివచ్చేవారు. ఇంక మిగిలింది దీనినుండి నార తీయడం. ఇది దాదాపు తొమ్మిది నెలలపాటు సాగేది. ఇంక వారు ఈ పని ఆపేద్దామనుకున్నారు.

## విలువ గొలుసు వలన కలిగే ప్రయోజనాలు

ఐ.డి.ఎఫ్. బృందంవారి అధ్యయనంలో, సహజ నారతో తయారుచేసి, విలువను జోడించిన జీవనశైలి ఉత్పత్తులకు పెద్ద పెద్ద పట్టణాల్లో మంచి గిరాకీ ఉందని తేలింది. మొదటగా ఈ గ్రామీణ మహిళలకు ప్రేరణనిచ్చి వాల్యూ చైన్ (ముడి సరుకులు సమకూర్చుకుని, వివిధ పద్ధతులలో వాటికి విలువను చేర్చి, ఉత్పత్తులను అమ్మడం అన్న ప్రక్రియలోని వివిధ దశల గొలుసు) లో ఒక్కో మెట్టూ ఎక్కడానికవసరమైన నైపుణ్యాలను అందించవలసి ఉంది. పట్టిన పట్టు వదలక ఐ.డి.ఎఫ్. జట్టు పాండురంగ్ వాలి అనే హస్తకళా నిపుణున్ని, ఈ మహిళలకు వారు వడికిన నార

దారంతో అల్లికను నేర్పించమన్నారు. ఈ కొత్త విద్య నేర్చుకునే ఆసక్తితో ఈ సంఘాన్ని వదిలిపోయిన సభ్యులు కూడా తిరిగి సంఘంలో చేరారు. ప్రభుత్వ శిక్షణా కేంద్రాలలో మూలపడిఉన్న నేత పరికరాలను అద్దెకు తెచ్చుకుని, రిపేర్లు చేయించుకుని, వాటి మీద శిక్షణ పొందారు.

ఈ మహిళల్లో ఏ ఒక్కరికీ అంతకుముందు నేతలో అనుభవం లేదు. వారి మొదటి ఉత్పత్తి ఒకింత ముతకగా ఉన్నా అసలు తాము ఈ పని చేయగలమన్న నమ్మకం వచ్చింది. వీరిలో చాలామంది దళిత కుటుంబాలకి చెందినవారు కావడం వలన ఈ కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవడం, మగ్గాలను కలిగి ఉండడం వీరికి గౌరవ సూచకంగా భావించారు. ఇప్పుడు వారు కేవలం వ్యవసాయ కూలీలుగా కాక నైపుణ్యం కలిగిన చేతివృత్తి నిపుణులుగా గుర్తింపు పొందడం వారు గర్వ కారణంగా భావించారు.

## బ్యాంకర్ల విశ్వాసం

ఈ మహిళా ఉత్పత్తిదారుల ఉత్సాహం చూసి వీరి బృందానికి 2004 లో చిత్రదుర్గ గ్రామీణ బ్యాంకు రూ. 2.5 లక్షల సబ్సిడీ లింక్డ్ ఋణాన్ని అందచేసింది. ఈ బృందం గ్రామంలోని ఒక ఖాళీ షెడ్డును అద్దెకు తీసుకుంది. ఆ సంవత్సరం వారందరు కలిసి సంపాదించినది రూ. 25,000 లకన్నా తక్కువ. అయితే నాబార్డ్ క్లస్టర్ ఏర్పాటుచేయవచ్చునన్న అవకాశాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించింది.

## మలుపు

సామాన్యంగా ఉండడంవలన ఈ ఉత్పత్తులను బెంగుళూరులో డిజైనర్లు ఎవరూ వీటిని కొనలేదు. ఒక స్వచ్ఛంద సంస్థగా ఉత్పత్తుల మర్కెటింగు ఐ.డి.ఎఫ్. సంస్థ చేపట్టలేదు. స్వయంసహాయక బృందాల మరియు చేతివృత్తి పనివారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తలకెత్తుకోలేదు. కాబట్టి ఐ.డి.ఎఫ్. ప్రొమోటర్లు బడుగు వర్గాలవారు ఉత్పత్తి చేసిన సరుకులను అమ్మిపెట్టడానికే అంకితమైన 'గ్రామ్య' అన్న సంస్థను జత చేశారు.

ఉత్పత్తులను ప్రదర్శించడానికి, తయారీదారులు వివిధ జాతీయ, అంతర్జాతీయ ఎగ్జిబిషన్లలో పాల్గొనడానికి గ్రామ్య సంస్థ తోడ్పడింది. సాదాగా, సహజంగా ఉన్న ఈ ఉత్పత్తులను ఫాబ్ ఇండియా వంటి ప్రముఖ మార్కెటింగ్ సంస్థలు గుర్తించాయి. ఫాబ్ ఇండియా 2006 లో 5 లక్షల రూపాయలకు ఒక బల్క్ ఆర్డర్ ను ఇచ్చింది. దీనితో ఈ తాయారీదారుల మనోధైర్యం పెరిగింది.

## సహజ నార క్లస్టర్ వికాసం

సహజ నార క్లస్టర్ కు లక్కవనహళ్ళి కేంద్రంగా మారింది. ఐ.డి.ఎఫ్. మరియు గ్రామ్య సంస్థల కృషి వలన, ఈ ఉత్పత్తుల గురించి పత్రికలలో వ్రాయడం వలన వీటికి బాగా గుర్తింపు వచ్చింది. స్థానిక, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వేతర సంస్థలు, బ్యాంకుల నుండి ఎంతోమంది సందర్శకులు విచ్చేయడం మొదలుపెట్టారు. నిలకడగా ఉండే పని, ఆదాయం, నగరవాసులతో ఏర్పడిన సంబంధాలతో సామాజిక గౌరవం లభిస్తుండడంతో మరెన్నో గ్రామాలు, మరెంతోమంది మహిళలు ఈ వ్యాపారంలో భాగస్వాములయ్యారు. అమెరికా నుండి ఇండస్ కార్ప్ లో అధ్యయనం చేయడానికి వచ్చిన మిస్. లిండా మని ఈ మహిళా ఉత్పత్తిదారులతోనే ఒక సంవత్సరం పాటు ఉండి ఎదుగుతున్న వీరి వ్యాపారం గురించి తెలుసుకున్నారు. అంతేకాక, ఈ మహిళలకు వారిని వారు ఎలా ఊహించుకోవాలో అన్నది కూడా తెలియచెప్పారు.

## విలువ గొలుసులో ముందుకు సాగడం

ఉత్పత్తిదారు మహిళలు అనుభవం గడిస్తున్నకొద్దీ ఐ.డి.ఎఫ్. సంస్థవారు వివిధ వర్క్ షాపుల ద్వారా ఒక్కటొక్కటిగా వీరికి అవసరమైన నైపుణ్యాలను అలవరిచారు. గ్రామాల్లో ఈ వర్క్ షాపులు జరపడానికి, ఎక్స్పోజర్ విజిట్లు (బయటి ప్రాంతాల సందర్శన) ఏర్పాటు చేయడానికి అంబేద్కర్ హస్త శిల్ప యోజన, భారత ప్రభుత్వం, నబార్డ్ కొంతమేరకు అందించిన తోడ్పాటు ఎంతో ఉపకరించింది. మార్కెట్ గురించి, జీవావరణం మరియు అందం గురించీ సునిశితమైన అవగాహన కలిగి, సామాజిక స్పృహ ఉన్న డిజైనర్లు కల్పించుకుని ఈ మహిళల సామర్ధ్యాలను పెంపొందించడంతో వీరి ఉత్పత్తులు వైవిధ్యాన్నీ, సౌందర్యాన్నీ సంతరించుకున్నాయి.

ఇప్పుడు వీరితో ఎక్కువగా కలిసి పనిచేస్తున్న ఇగ్లండు నుండి తిరిగి వచ్చిన డిజైనర్ శ్రీమతి సవిత పారిఖ్ "ఈ సహజ నార యొక్క అందానికి నేను చాలా ముగ్ధురాలినయ్యాను. ఇవి ఎంతో దేశీయంగాను, అలాగే సమకాలీనంగానూ కూడా కనిపిస్తున్నాయి. పైగా ఇవి పర్యావరణానికి కూడా అనుకూలమైనవి. అంతేకాక వీటిని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలనుకుంటున్న పేద మహిళలు ఉత్పత్తి చేస్తున్నారు. ఒక గిరిజన సంతలో నేను వీటిని చూడడం తటస్థించింది. అప్పుడే వీరి సమైక్య కృషికి నేను డిజైన్లు రూపొందించి, మార్కెట్ లింకులను అందించి విలువను

▪ జమ్ముగడ్డి నుండి నారను తీస్తున్న మహిళలు



చేకూర్చగలనని అనుకున్నాను", అని అంటారు. ఆమె ఐ.డి.ఎఫ్. – గ్రామ్య జట్టుకు తోడ్పడుతున్న బెంగుళూరుకు చెందిన రాజశేఖర్ నారాయణ్ గారితో కలిసి వివిధ రకాల నారలను కలగలిపి కార్పొరేట్ బహుమతులు, ప్యాకింగుల వంటి ప్రత్యేకమైన సమకాలీన ఉత్పత్తులు తయారుచేయడానికి సహాయపడ్డారు.

## విస్తరణ

ఉత్పత్తుల వైవిధ్యం వడికిన దారం నుండి అందంగా, ఆకర్షణీయంగా ఉన్న రన్నర్స్, విండో బ్లైండ్స్, యోగా మాట్స్, ఫైల్స్, ఫోల్డర్స్, కోస్టర్స్, డిన్నర్ మాట్స్, లాంప్ షేడ్స్, బెడ్ షీట్లు, దిండు గలీబులు మొదలైన ఎన్నో రకాల ఉపయుక్తమైన చేతితయారీ వస్తువులకు విస్తరించింది. ఈ విలువ గొలుసులోని వివిధ దశలలో 152 మంది మహిళలు వివిధ రకాల పనులలో నిమగ్నమై ఉన్నారు. ఒక 25 మగ్గాలు ఉండగా ఒక 72 మంది మహిళలు ఈ కార్యక్రమంలో చేరి ఈ ఉత్పత్తుల తయారీలో ప్రాథమిక దశ నుండీ నేర్చుకుంటున్నారు. ఈ సామూహిక కార్యక్రమం 2008 లో 30 లక్షల రూపాయల విలువ చేసే సరుకును ఉత్పత్తి చేసి మార్కెటింగ్ చేసింది. ఈ ఉత్పత్తిదారులందరూ ఇప్పుడు ఫాబ్ ఇండియా అనుబంధ సంస్థ అయిన దక్కన్ క్రాఫ్ట్స్ & వీవర్స్ ప్రై.లి. లో షేర్ హోల్డర్లు. వీరందరికీ ఇప్పుడు జీవిత భీమా కవరేజి ఉంది. ఎవరికివారు సొంత షెడ్డు, ఆఫీసు కట్టుకోవడానికి, వర్కింగ్ క్యాపిటల్ మొదలైన ఆర్థిక అవసరాలను తీర్చడానికి ఈ మహిళా సభ్యులకొరకు ఐ.డి.ఎఫ్. ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ మైక్రో ఫైనాన్స్ సేవలు, బ్రిడ్జి లోన్లు ప్రవేశపెట్టింది. ఉత్పత్తిదారులు కొంత పెట్టుబడి పెట్టగా సోలార్ లైటింగ్ సిస్టం కూడా అమర్చబడింది.

## వ్యవసాయం మీద ప్రభావం

ఇవన్నీ జరుగుతున్నా, ప్రస్తుతం ఉన్న స్థాయిలో ఈ పనులేవీ వ్యవసాయానికి అడ్డుకాలేదు. ఇప్పటికీ నాట్లు వేసేటప్పుడు, కోత కోసేటప్పుడు చాలామంది మహిళలు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. వ్యవసాయం వారి సామాజిక, ఆర్థిక సంస్కృతిలో భాగం కాబట్టి కొత్తగా మొదలు పెట్టిన ఈ కార్యక్రమాలు వ్యవసాయంపై ప్రతికూల ప్రభావాన్ని చూపలేదు.

మహిళలలో పెరిగిన ఆత్మవిశ్వాసం పరోక్షంగా వ్యవసాయంలోని ఆర్థిక అంశాలను, స్థానిక ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను కూడా ప్రభావితం చేసింది. మహిళలకు ఈ ఆత్మవిశ్వాసం కేవలం వారు ఆర్థికంగా స్వతంత్రులవ్వడం వలన కాక, వారు సామాజికంగా కూడా సాధికారత సాధించడంవలన ఏర్పడింది. ఇప్పుడు అరటి రైతులు అరటి బోదెలను ఉచితంగా ఇవ్వడం లేదు. మహిళలు వాటిని డబ్బు పెట్టి కొనవలసివస్తోంది. నార తీసిన తరువాత మిగులు వ్యర్థాలను కంపోస్ట్ చేస్తున్నారు. ఇప్పుడు వెర్మీకంపోస్టింగ్ (వానపాము ఎరువు) విలువ గ్రామంలో అందరూ తెలుసుకున్నారు. ఈ గ్రామం ఒక క్లస్టర్ గా ఏర్పడుతున్నందున గ్రామంలోని యువతకు ఆటో రిక్షాలు నడపడం, తెలిఫోను బూత్ లు, చిన్న చిన్న హోటళ్ళు పెట్టుకోవడం వంటి ఎన్నో స్వయంఉపాధి అవకాశాలు లభించాయి.

## ముందున్న సవాళ్ళు

నిరుపేద మహిళలు సుస్థిరమైన జీవనోపాధులను అన్వేషిస్తూ చేస్తున్న ప్రయాణంలో వారికి తోడుగా సాగుతున్న ఐ.డి.ఎఫ్. – గ్రామ్య జట్టుకి వీరి ముందున్న సవాళ్ళ గురించి తెలుసు. ఈ సామూహిక వ్యాపార కార్యక్రమాన్ని, వివిధ దశలలోని కార్యక్రమాలపై, ప్రధానంగా ఉత్పత్తుల యొక్క దూర మార్కెటింగ్ వంటి వాటిపై సామూహిక హక్కును, రిస్కును (నష్టం వచ్చే అవకాశం) సంస్థాగతం చేయడం అన్నింటిలోకీ ముఖ్యమైనది. విలువగొలుసులోని వివిధ కార్యకలాపాలు ఒక్కో బృందానికి ప్రత్యేకంగా మారగా వీటిని మెట్ట వ్యవసాయపు పనులతో పరస్పర పూరకంగా ఉండేటట్లు సమాకలనం చేయడంపై దృష్టిపెట్టవలసి ఉంది. లేకపోతే లేబర్ కొరత వలన ఈ వ్యవసాయ సంస్కృతి అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఈ కార్యక్రమానికి లభించిన గుర్తింపు, పేద మహిళలకు ఈ కార్యక్రమం వలన కలుగుతున్న ప్రయోజనాల దృష్ట్యా ముందు కొంత హేళనకు గురైనా తర్వాత ఈ విజయం తమదని రాజకీయ నాయకులు చెప్పుకోవడానికి ఆస్కారముంది. ఇటువంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే అన్ని దశలలోని కార్యక్రమాలపై దృఢమైన సామూహిక స్వామిత్వం ఉండాలి.

**Srikantha Shenoy TV**
Executive Trustee,
Initiatives for Development Foundation
141/A, Usha, 25th Cross, II Block,
Rajaji Nagar, Bengaluru-560 010
Karnataka, India

Website: www.idfdevelopment.org

E- mail: idfbangalore@gmail.com; srikantha.shenoy@gmail.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 11, సంచిక 3 జూన్, 2009

# ఇకోటూరిజం: రూపుదిద్దుకుంటున్న గ్రామీణ వ్యాపారం

**స్థానిక ప్రజలకు సుస్థిరమైన ఉపాధి అవకాశాలను కలుగచేయడం స్థానిక సంస్కృతిని, సాంప్రదాయాలను, పర్యావరణాన్ని, విజ్ఞాన వ్యవస్థలను, జీవన సరళిని పరిరక్షించి, ప్రోత్సహిస్తుంది. 'గ్రాస్ రూట్స్' అన్న స్వచ్ఛంద సంస్థ 'విలేజ్ టూరిజం' (గ్రామ పర్యటన) అన్న భావన ద్వారా మహరాష్ట్రలోని పురుష్వాడి మరియు కొహసె గ్రామస్థులకు సరికొత్త ఉపాధి అవకాశాలను కల్పించింది.**

పల్లెటూళ్ళలో చాలామందికి పొలాలుండడంవలన సంవత్సరంలో 8–10 నెలలపాటు ఏదో ఒక పని మీద ఉంటారు. వారి విద్య, ఆరోగ్య మరియు సామాజికపరమైన ఇతర ఖర్చులకు పొలం మీద వచ్చే బొటాబొటి ఆదాయానికి తోడు వారికి ఏదైనా అదనపు ఆదాయం అవసరమౌతుంది. ఈ అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి గ్రామాలలోని ప్రజలు వివిధ బ్రతుకు తెరువు మార్గాలను అవలంభించవలసి ఉంటుంది. తరచుగా ఈ అదనపు ఆదాయం కోసం అప్పటికే అతిగా వినియోగంలో ఉన్న సహజ వనరులపై మరింత భారం మోపడం, లేదా నగరాలకు, పట్టణాలకు వలసపోవడం జరుగుతూ ఉంటుంది. అన్నింటికన్నా ముఖ్యంగా ఈ ప్రక్రియలో స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానాలు అంతరించిపోతాయి. ఇదంతా కూడా వారు నివసిస్తు ఉన్న చోట వారికి ఉపాధి అవకాశాలు లేకపోవడం వలన జరుగుతుంది.

దేశవ్యాప్తంగా 200 లకు పైగా 'బాధ్యతాయుత గ్రామ పర్యాటకస్థలాలను' అభివృద్ధి చేసే సామాజిక ఔత్సాహిక యత్నం 'గ్రాస్ రూట్స్'. ఈ గ్రామ పర్యాటక స్థలాలకు గ్రామస్థులే సొంతదారులు. వారే నిర్వహించి నడుపుతారు. బాధ్యతాయుతమైన గ్రామీణ పర్యాటకం గ్రామవాసులకు సుస్థిరమైన ఉపాధి అవకాశాలను కలుగచేస్తుందని గ్రాస్ రూట్స్ విశ్వాసం. ఈ విషయాన్ని ప్రభుత్వం కూడా గుర్తించింది. గత మూడు సంవత్సరాలుగా గ్రాస్ రూట్స్ సంస్థ మహరాష్ట్రలోని కొహసె మరియు పురుష్వాడి గ్రామాలలోని గిరిజనులతో కలిసి ప్రజలు నిర్వహించే గ్రామీణ పర్యాటక కార్యక్రమంలో పనిచేస్తున్నారు. ఈ ప్రయత్నం యొక్క ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి.

## గ్రాస్ రూట్స్ మోడల్

- అనువైన స్థలాల ఎంపిక. అటు తర్వాత గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించడం.
- ఓరియంటేషన్ ప్రోగ్రాములు (ఉపోద్ఘాత కార్యక్రమాలు). అటు తర్వాత ఎక్స్పోజర్ విజిట్లు (అవగాహనా క్షేత్ర సందర్శన).
- ప్రధానంగా మహిళలు, యువకులు ఈ కార్యక్రమంలో భాగం తీసుకునేలా ప్రోత్సహించడం జరిగింది. మహిళలకు వంటల్లో, యువకులకు గైడ్స్ గా మరియు హౌస్ కీపింగ్ లోను శిక్షణ ఇచ్చారు.
- పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు (టాయిలెట్లు వంటివి) నిర్మించబడ్డాయి.
- గ్రామ పర్యాటక కమిటీల ఏర్పాటు మరియు టూరిజం నిర్వహణలో శిక్షణ
- ఆతిధ్య సేవలు సరిగా ఉండేలా చూడటానికి మానిటరింగ్ (పర్యవేక్షణ) మరియు నాణ్యతా నియంత్రణ వ్యవస్థలు

గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడం, గ్రామాల్లో టూరిజం అన్న భావనను మార్కెటింగ్ చేయడం. గ్రామాల్లో టూరిజం యొక్క నాణ్యతా నియంత్రణ మరియు పర్యవేక్షణ వంటి పనులలో గ్రాస్ రూట్స్ సంస్థ నిమగ్నమైంది.

కొహసె మరియు పురుష్వాడి గ్రామాలు విలేజ్ టూరిజం డెస్టినేషన్లగా రూపుదిద్దుకున్నాయి. కొహసేలో 150 గడపలున్నాయి. పురుష్వాడిలో 109 గడపలున్నాయి. ప్రస్తుతం కొహసేలో 15 కుటుంబాలు, పురుష్వాడిలో 50 కుటుంబాలు ఈ టూరిజం కార్యక్రమంలో పాలుపంచుకున్నాయి.

## ఈ ప్రక్రియ

కొన్ని అంశాల ఆధారంగా ఈ రెండు గ్రామాలనూ ఎంపిక చేసిన తరువాత కొన్ని దఫాల గ్రామ సమావేశాలు జరిపారు. గ్రాస్ రూట్స్ వారి తోడ్పాటుతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెడదామని గ్రామస్థులు నిర్ణయించుకోవడానికి ముందు 2–3 నెలల పాటు ఈ

పొలంలో సేద్యపు పనులు నేర్చుకుంటున్న పర్యాటకులు



## గంగారాం కథ

పురుష్వాడిలోని అనేకమందిలాగే గంగారాం కూడా ఒక్క మరాఠీ భాష మాత్రమే మాట్లాడగలడు. గంగారాంను గైడ్ గా నియమించినప్పుడు అతనికేం చేయాలో పాలుపోలేదు. మొదటి విజిట్లో, భయంతో అతను రోజంతా మౌనంగానే ఉండిపోయాడు. హిందీలో మాట్లాడడానికి కూడా మొహమాటపడిపోయాడు. అయితే కొంత ప్రోత్సాహంతో, శిక్షణతో, ఇంకా ఎక్కువమంది పర్యాటకులతో మాట్లాడుతూ ఉండడం వలన లభించిన అనుభవంతో గంగారాం ఇప్పుడు హిందీలో బాగా మాట్లాడడమే కాక ఇంగ్లీషులో కూడా మాట్లాడడం మొదలుపెట్టాడు. పర్యాటకులను 'గుడ్ మార్నింగ్' అని, 'హౌ ఆర్యూ?' అనీ పలకరిస్తాడు. ఇప్పుడు గంగారాం చదువుకుంటున్నాడు. భవిష్యత్తులో టీచర్ కావాలన్నది అతని అభిలాష.

కార్యక్రమం గురించి తెలుసుకోవడం జరిగింది.

ఒక గ్రామాన్ని టూరిజం డెస్టినేషన్ గా తీర్చిదిద్దడంలో భాగంగా ఆ గ్రామస్థుల జీవన సరళిలోని ప్రత్యేకతలను ఒకచోట పొందుపరిచి దానిని ప్రదర్శనకు ఉంచుతారు. గ్రామస్థులు తమ సుముఖతను తెలియచేశాక ఇన్ఫ్రాస్ట్రక్చర్, శిక్షణా కార్యక్రమాలు, మరియు కమిటీలను ఏర్పాటు చేయడం వంటివి చేపడతారు. కొహెసె మరియు పురుష్వాడి గ్రామాలలో 65 కుటుంబాలవారు గైడ్లగాను, హౌస్ కీపర్లగాను, వంటవారిగాను వివిధ రకాల నైపుణ్యాలలో శిక్షణ పొందారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కొన్ని మాడ్యూళ్ళు హాస్పిటాలిటీ (ఆతిధ్య రంగ) నిపుణులు చేపట్టగా, ఎక్కువ భాగం గ్రాస్ రూట్స్ సిబ్బంది చేపట్టారు.

పర్యాటకులు ఉండడానికి టెంట్లు, ఖాళీ ఇళ్ళు సిద్ధం చేశారు. ఒక్కో ఇంటిలో/టెంట్ లో ఒక శుభ్రమైన పరుపు, దుప్పట్లు, కుర్చీలు, నీటి బిందెలు/కంటైనర్లు మరియు డస్ట్ బిన్లు ఉంచారు. టాయిలెట్లు, బాత్ రూములు కట్టారు. సోలార్ లాంతర్ల తో లైటింగ్ ఏర్పాట్లు చేశారు.

గ్రామంలో టూరిజం కార్యక్రమం అమలౌతున్న తీరును పర్యవేక్షించడానికి గ్రామంలోని వివిధ వర్గాల ప్రతినిధులతో కూడిన ఒక గ్రామ పర్యాటక కమిటీ ఏర్పాటైంది. పురుష్వాడి టూరిజం కమిటీలో ఆరుగురు సభ్యులున్నారు. వీరిలో ఇద్దరు స్త్రీలు, ఇద్దరు యువకులు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ కమిటీ ప్రతి రెండు నెలలకొకసారి సమావేశమౌతుంది.

### మహిళల పాత్ర

గ్రామంలోని మహిళలు సాంప్రదాయ వంటకాలు వండుతారు. ఈ వంటలు ఆయా కాలాన్ని బట్టి మారుతూ ఉంటాయి. వీరు సాంప్రదాయ పద్ధతిలో వంటలను పొయ్యిల మీదే వండుతారు. వీరి వంటలు సజ్జ, జొన్న, వరి, గోధుమ వంటి వాటితో చేసిన రొట్టెలు, పప్పు, అన్నం, అప్పుడప్పుడు కూర, ఊరగాయ మరియు ఉల్లిపాయతో అతి సామాన్యంగా ఉంటాయి. మొదట్లో వంట చేయడం మొదలుపెట్టినవారికి, "ఎంత వండాలి?", "ఏమి వండాలి?", "ఎలా వడ్డించాలి?" అన్న అనుమానాలు చాలా వచ్చాయి. వచ్చిన పర్యాటకుల వలన, ఈ మహిళలు వాళ్ళలో వాళ్ళు వారి అనుభవాలను, పరిజ్ఞానాన్ని పంచుకోవడం వలన వారి వంట పనిలో సమర్ధత పెరిగింది.

వచ్చిన పర్యాటకులతో మెలగడం వలన క్రమంగా ఈ మహిళలకు పర్యాటకుల అభిరుచులు అవగతమయ్యాయి. దానిబట్టి వారు వారి వంటలలో మార్పులు చేయడమే కాక వడ్డించే విధానంలో కూడా మార్పులు చేశారు. ఇంక ఇప్పుడు ఈ మహిళలు పదార్థాలను మరీ ఘాటుగా, కారంగా చేయడం లేదు. వీరు చెక్కెర వేయకుండా టీ పెట్టడం, చెక్కెరను విడిగా ఒక పాత్రలో ఉంచడం నేర్చుకున్నారు. సగటు గ్రామస్థుల కన్నా నగరవాసులు తక్కువ ఆహారం తీసుకుంటారన్న విషయాన్ని వీరు గుర్తించారు. ఇది తెలుసుకోవడం వలన అనవసరంగా ఆహారం వృధా పోయేది కాదు. అలా పెట్టుబడి తగ్గి లాభం పెరిగేది.

మొదట్లో ఈ మహిళలు ఉమ్మడి వంటింట్లో వంట చేసేవారు. తరువాత వండేవారి ఇంట్లోనే వంటచేయడం మొదలుపెట్టిచూశారు. ఇది పర్యాటకులకు బాగా నచ్చింది. వంట చేసేవారికీ ఇది నచ్చింది. వారి సొంత ఇంటిలో ఉండి పనిచేయడం వారికి హాయిగా ఉంది.

మొదట్లో ఇల్లును సరిగా ఉంచే (హౌస్ కీపింగ్) బాధ్యతకూడా మహిళలే తీసుకునేవారు. ఈ పనులలో, వచ్చినవారికి స్నానానికి వేడినీళ్ళు పెట్టి ఇవ్వడం ఒక ముఖ్యమైన పనిగా ఉండేది. వేడినీళ్ళు హౌస్ కీపర్ ఇంటిలో కాచి స్టీలు బిందెలతో పర్యాటకులు బస చేసే చోటికి తీసుకురావడం జరిగేది. ఇది చాలా శ్రమగా ఉండేది. దీనికి గ్రామస్థులే ఒక ప్రత్యామ్నాయాన్ని సూచించారు. వారు ఒక పెద్ద పాత్రను కొని పర్యాటకులు బస చేసిన ప్రాంతంలో ఉంచి వేడినీళ్ళు కాచసాగారు. దీనివలన నీళ్ళు మోసుకొచ్చే శ్రమ తప్పింది. క్రమంగా ఈ హౌస్ కీపింగ్ పనులు గ్రామంలోని యువతకు

■ గ్రామస్థులతో సహపంక్తి భోజనాలు



బదిలీ అయ్యాయి. అంటే వీరు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారన్నమాట.

## నాణ్యతా నియంత్రణ యంత్రాంగం

వివిధ పర్యాటక బృందాలకు నాణ్యమైన సేవలు అందేలా చూడడానికి నాణ్యతా నియంత్రణ అవసరమౌతుంది. అంతేకాక, ఈ పర్యవేక్షణ మార్కెటింగ్ వ్యూహాలను సరిదిద్దుకోవడానికి, నాగరికత వ్యత్యాసాల వల్ల ఘర్షణలు ఏర్పడే ఆస్కారంలేని వ్యవస్థలను రూపొందించడానికి తోడ్పడుతుంది. ఈ నాణ్యతా నియంత్రణ వ్యవస్థలో వంటవాళ్ళు, హౌస్ కీపర్లు, గైడ్ల పనితీరు యొక్క నాణ్యతను పర్యవేక్షించడానికి అదే గ్రామానికి చెందిన ఒక శిక్షణ పొందిన విలేజి సూపర్వైజర్ ఉంటాడు. ఈ కార్యక్రమం చేపట్టడం వలన గ్రామంలో వస్తున్న సామాజిక, సాంస్కృతిక మార్పు అభిలషణీయమైనదిగాను, వెర్రితలలు వేయకుండాను చూసే బాధ్యత కూడా ఈ పర్యవేక్షణ వ్యవస్థదే. ఇందుకొరకు వివిధ సేవలను అందించేవారు, గ్రామ టూరిజం కమిటీ కనీసం నెలకొక్కసారైనా సమావేశమౌతారు. పర్యాటకులు అందించే సలహాలు, సూచనలు కూడా ఈ నాణ్యతను మెరుగుపరచుకోవడానికి దోహదపడతాయి.

## మార్కెటింగ్ మరియు వ్యాపార వృద్ధి ప్రయత్నాలు

ఒక్కో గ్రామం యొక్క మార్కెటింగ్ తంత్రాన్ని రచించేటప్పుడూ ఆ గ్రామం యొక్క ప్రత్యేకతను చాటే జీవనశైలి, వంటకాలు, సంస్కృతి, విజ్ఞాన వ్యవస్థలు మరియు జీవవైవిధ్యం వంటివాటిపై దృష్టి పెట్టడం జరుగుతుంది. వివిధ పర్యాటక వర్గాలవారికి ఈ గ్రామాల గురించి తెలియచెప్పేటప్పుడు ఈ గ్రామాల్లో నెలకొన్న వాస్తవిక పరిస్థితుల గురించి, ఆయా పర్యాటక వర్గాలవారికి ఎదురవడానికి ఆస్కారమున్న ఇబ్బందుల గురించి కూడా చెప్తారు.

## పర్యాటకులను ఆకర్షించడం

ఈ రెండు గ్రామాలను దాదాపు 500 మంది పర్యాటకులు సందర్శించారు. వీరిలో 95 % మంది నగరాలకు చెందిన స్వదేశీ పర్యాటకులే. వీరంతా ప్రధానంగా పునే, ముంబై నుండి వచ్చినవారు. వీరిలో కార్పొరేట్ బృందాలు, యువకుల జట్లు, కళాశాల విద్యార్థులు, కొద్దిమంది కుటుంబసభ్యుల, స్నేహితుల బృందాలు. ఒక 5 % వరకూ ఒంటరి పర్యాటకులు కూడా ఉన్నారు. ఈ గ్రామాల్లో ఉండడం వీరందరికీ చాలా నచ్చింది.


**NATIONAL BANK FOR AGRICULTURE AND RURAL DEVELOPMENT**

NABARD

*Mission:* ***To promote sustainable and equitable agriculture & rural prosperity through effective credit support, related services, Institutional development and other innovative initiatives.***

***Major activities:***

- Credit functions: Refinance for production credit (short term), investment credit (medium and long term) to banks and financial institutions and infrastructure funding to State Governments.
- Development Functions: To reinforce the credit functions and to make credit more profitable to farmers through development initiatives under :
  - Research and Development Fund (R & D F)
  - Rural Innovation Fund (RIF)
  - Farm Innovation and Promotion Fund (FIPF)
  - Watershed Development Fund (WDF).
  - Farmers' Technology Transfer Fund (FTTF)
  - Institutional development.
  - Microfinance Development and Equity Fund (MFDEF).
- Supervisory functions: NABARD shares with RBI certain regulatory and supervisory functions in respect to Co-operative Banks and RRBs.
- NABARD also provides comprehensive consultancy services relating to Agriculture & Rural Development through NABCONS.

**For Further details contact NABARD,** 1-1-61, RTC 'X' Road, Musheerabad, PB No. 1963, Hyderabad – 500 020.Ph: 040-27685502/9866012835; Email : hyderabad@nabard.org; Website: www.nabard.org

**~~~~~~~~~~~~ COMMITTED SERVICE TO RURAL PROSPERITY ~~~~~~~~~~~~**

Nabcons

**Nabard Consultancy Services (Pvt) Ltd.,**

**(Nabcons)**

**(Wholly -Owned Subsidiary of NABARD)**

ISO 9001:2008 Company

**www.nabcons.com**

**We provides consultancy on project design, appraisal and evaluation in agriculture, agro-processing, micro finance and rural developement**

పర్యాటకులను ఆకర్షించడానికి గ్రామస్థులు ఈ కార్యక్రమాలను/పద్ధతులను ప్రదర్శించారు:

- స్థానిక జీవన శైలి
- కట్టెలు కొట్టడం, వంట చేయడం, నీరు తేవడం వంటి రోజువారీ పనులు
- వ్యవసాయం, పశుపోషణ వంటి జీవనోపాధులు
- స్థానిక వంటలు – స్థానికంగా, సేంద్రీయ పద్ధతిలో ఆయా కాలాల్లో పెంచిన ఉత్పత్తులతో సాంప్రదాయబద్ధంగా పొయ్యిల మీద వండిన ఆహారం
- స్థానిక పర్యావరణం – భూదృశ్యాలు – ట్రెక్కింగ్, ఊర్లోని చెరువుల్లో ఈత కొట్టడం, సువిశాలమైన దృశ్యాలు, ఏకాంత ప్రదేశాలు
- స్థానిక చారిత్రాత్మక, ప్రాకృతిక మరియు మతపరమైన ప్రదేశాల సందర్శన – ఉదా. పురుష్వాడికి 55 కి.మీ. దూరంలో 1.5 ఎకరం మేర విస్తరించి ఉన్న భారీ మర్రిచెట్టు మరియు అక్కడివారు నమ్మే పురాణాలు, వింతలూ, విశేషాలు. ఈ ప్రదేశాలన్నీ అరణ్యంలో ఉన్నాయి కాబట్టి అక్కడి వారికి మాత్రమే ఇవి తెలుస్తాయి.
- దేశీయ పండుగలు, పబ్బాలు
- ఆ ప్రాంతంలోని చెట్లూ, మొక్కలూ, పురుగులు, వాటి మధ్య ఉన్న సంబంధాలు, వాటి ఔషధీయ ఉపయోగాలు.

## గ్రామస్థులకు కలిగే ప్రయోజనాలు

గ్రామస్థులు అందించే సేవలకు లభించే డబ్బు వారి కుటుంబాల ఆదాయాన్ని గణనీయంగా పెంచింది. పర్యాటకులు గ్రాస్ రూట్స్ సంస్థకు ముందుగానే డబ్బు చెల్లిస్తారు. అప్పుడు ఈ సంస్థవారు సేవలు అందించిన వారికి చెల్లిస్తారు. ప్రస్తుతం పురుష్వాడి లోని 109 కుటుంబాలలో 50 కుటుంబాలు టూరిజం లో ప్రత్యక్షంగా పాలుపంచుకుంటున్నాయి. వారి సాలీన అదాయం 20–30 % పెరిగింది. ఈ గ్రామాలలోని కుటుంబాల సగటు ఆదాయం ఏడాదికి రూ.12,000 – 16,000 వరకూ ఉంటుంది. దాదాపు 50 మందికి ఏడాదికి రూ.4,000 నుండి 5,000 వరకూ అదనపు ఆదాయం సమకూరుతోందని అంచనా. ఈ కార్యక్రమం మొదలుపెట్టిన మూడేళ్ళ అనంతరం ఎంత లేదన్నా ఒక్కో గ్రామానికి సగటున ఏడాదికి 3–4 లక్షల డబ్బు వచ్చే అవకాశం ఉంది.

పర్యాటక రంగానికి మంచి మల్టిప్లయర్ (వృద్ధి చెందే) ప్రభావం ఉంటుంది. గ్రామంలో ఈ పర్యాటక కార్యక్రమం చేపట్టడం వలన గత ఆర్థిక సంవత్సరంలో 700 పనిదినాలకు పైగా ఉపాధి కల్పించబడింది.

గ్రామస్థులు గ్రహించిన మరొక ముఖ్యమైన ప్రయోజనం వారి గ్రామాలలోని యువత పురోగమించడం. పురుష్వాడిలో గైడ్లగా శిక్షణ ఇవ్వబడిన 15 మందిలో 7 మంది కళాశాలకు వెళ్ళడం మొదలుపెట్టారు.

పౌల్ట్రీకి, పెరటి తోటలకి, వ్యవసాయ ఉత్పత్తులకి, ఔషధీయ మొక్కలకి, ఊరగాయలకి గిరాకీ ఏర్పడింది.

పర్యావరణంపై కూడా సానుకూల ప్రభావమే ఉంది. గ్రామస్థులకు వారి జీవ వైవిధ్యాన్ని కాపాడుకొందుకు, వారి జీవావరణాన్ని అందంగా చూపించుకొందుకు ఒక ప్రోత్సాహకం దొరికింది.

పర్యాటకులు తమ భోజనాన్ని ఆస్వాదిస్తారనీ, తమ సంస్కృతిని, సాంప్రదాయాన్నీ, స్థానిక చికిత్సా పద్ధతులనూ ఇష్టపడతారనీ, వారి కథలను, కబుర్లనూ విని ఆనందిస్తారనీ గ్రామస్థులు తెలుసుకున్నారు. పర్యాటకులతో వారి సంస్కృతి, సాంప్రదాయాలను పంచుకోవడం గ్రామస్థులకు ఒకింత గర్వంగా ఉంది. ఇందుమూలంగా వారి సంస్కృతి, సాంప్రదాయ విజ్ఞానం పునరుద్ధరింపబడ్డాయి. గ్రామంలోని యువత వారి నాటకాలు వేసే కళను తిరిగి మొదలుపెట్టారు. గత సంవత్సరం స్థానిక మార్కెట్ సంబరాల్లో వారికి ద్వితీయ బహుమతి కూడా లభించింది.

పురుష్వాడి గ్రామస్థులు పర్యాటకులకోసం ప్రకృతి ఒడిలో వేసిన రంగురంగుల టెంట్లు



**Inir Pinheiro**
No 3, Silver Coin,
D'monte Lane, Orlem,
Malad, West Mumbai,
Mumbai- 400 064
Email: inir.pinheiro@grassroutes.co.in

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 11, సంచిక 3 జూన్, 2009

లీసా ఇండియా
LEISA INDIA
తెలుగులో ఈ సంచికను ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్ వారి భాగస్వామ్యంతో లీసా ఇండియా టీమ్ వారు ప్రచురించారు. ఎయమ్ఇ సంస్థ చిరునామా : ఎయమ్ఇ సంస్థ, నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్, బనశంకరి, బెంగళూరు – 560 085